RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 138 పేజీలు: 08 ఆదివారం02నవంబర్2025

## నేను దేశ ద్రోహినా?..

### కిషన్ రెడ్డిపై అజారుద్దీన్ సీరియస్

ప్రజా గొంతుక డెస్క్ అజారుద్దీన్, కిషన్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు."దేశ కీర్తిని ప్రపంచానికి చాటిన నేను దేశద్రోహినా?" అని అజారుద్దీన్ ఆవేదన వ్యక్తం చేశారు. మ్యాచ్ ఫిక్సింగ్ ఆరోపణల నుంచి న్యాయస్థానం తనకు క్లీన్ చిట్ ఇచ్చిందని గుర్తుచేశారు. అయినప్పటికీ, మాట్లాడటానికి మరే అంశం లేక బీజేపీ నేతలు పదేపదే పాత ఆరోపణలనే తిరగదోడుతున్నారని మండిపడ్డారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను దృష్టిలో ఉంచుకునే బీజేపీ తనను లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేస్తోందని ఆరోపించారు.కిషన్ రెడ్డికి క్రికెట్ గురించి ఏం తెలుసని అజారుద్దీన్ ప్రశ్నించారు. "ఆయనకు కనీసం క్రికెట్ బ్యాట్ అయినా సరిగ్గా పట్టుకోవడం వచ్చా?" అంటూ ఘాటుగా విమర్శించారు.



## తెలంగాణ ప్రజలబాణాన్ని

### ప్రజల సమస్యలకోసమే జనంబాట

ప్రజా గొంతుక డెస్క్ ప్రజల సమస్యలను దగ్గర నుంచి తెలుసుకోవడం కోసమే జనంబాట కార్యక్రమాన్ని చేపట్టామనిఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు. తాను వాళ్ల, వీళ్ల బాణాన్ని కాదని తెలంగాణ ప్రజల బాణాన్ని అని అన్నారు. జనం బాట పూర్తయిన తర్వాత మా కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. ప్రజల తరఫున పోరాడాల్సిన పార్టీలు ఆ పనిచేయటం లేదన్నారు. తమ ప్రాధాన్యం ప్రజల సమస్యలు తీర్చటమే, మేము ప్రజల గొంతుకగా మారుతామని అన్నారు. ఇప్పుడు ప్రధాన పార్టీలన్నీ జూబ్లీహిల్స్ ఎన్నికలో బిజీగా ఉన్నాయన్నారు. మొంథా తుపానుతో రైతులు నష్టపోయిన పట్టించుకోవడం లేదన్నారు.






## అహ నా పెళ్ళంట సీన్ బీఆర్ఎస్‌దే

ప్రజా గొంతుక డెస్క్ అహ నా పెళ్ళంట మాట బీఆర్ఎస్ పార్టీకి సరిగ్గా సరిపోతుందని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కౌంటర్ ఇచ్చారు. నిరుద్యోగులకు ఉద్యోగాల ఆశ చూపి, కేబినెట్‌లో ఐదేళ్లు మహిళా మంత్రి లేకుండా ప్రభుత్వం నడిపిన నీచ చరిత్ర బీఆర్ఎస్ పార్టీది అని దుయ్యబట్టారు.



## 500 రోజుల్లో సీఎంగా కేసీఆర్

ప్రజా గొంతుక డెస్క్ రేవంత్ రెడ్డి పదవి తాత్కాలికమేనని.. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌కు డిపాజిట్ కూడా రాకుండా ఓడిస్తే 500 రోజుల్లో మళ్లీ కేసీఆర్ సీఎంగా వస్తారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.ఒక్క సీటు కోసం ముఖ్యమంత్రి, 14 మంది మంత్రులు గల్లీ గల్లీ తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు.



## మృతుల కుటుంబాలకు 15 లక్షల ఎక్స్‌గ్రేషియా

ప్రజా గొంతుక డెస్క్ కాశీబుగ్గ తొక్కిసలాట ఘటనలో మృతి చెందిన 9 మంది భక్తుల కుటుంబాలకు ఏపీ ప్రభుత్వం రూ. 15 లక్షలు, కేంద్ర ప్రభుత్వం రూ. 2 లక్షలు కలిపి మొత్తం రూ. 17 లక్షల ఆర్థిక సాయం అందిస్తుందని మంత్రి నారా లోకేష్ ప్రకటించారు. తీవ్రంగా గాయపడిన వారికి రాష్ట్రం నుంచి రూ. 3 లక్షలు, కేంద్రం నుంచి రూ. 50 వేలు కలిపి మొత్తం రూ. 3.5 లక్షలు ఇస్తారు.

## ఆటోల్లో తిరుగుతున్న బిల్లా రంగాలు

ప్రజా గొంతుక డెస్క్ ప్రజలు కారును షెడ్డుకి పంపించారని విమర్శించారు. బిల్లారంగాలు జూబ్లీహిల్స్‌లో ఆటోల్లో తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. పేదోళ్ల దైవం పీజేఆర్ మృతిచెందినప్పుడు.. ఆయన కుటుంబానికి ఏకగ్రీవంగా ఇవ్వాలని నిర్ణయం జరిగింది. పీజేఆర్ కుటుంబానికి ఎన్నిక ఏకగ్రీవం చేయాలని ఆనాడు టీడీపీ కూడా మద్దతు ఇచ్చింది. కానీ కేసీఆర్ ఎన్నికలో పోటీ అభ్యర్థిని నిలబెట్టారు.



## ఆర్జేడీ అధికారంలోకి వస్తే అటవికరాజ్యమే

ప్రజా గొంతుక డెస్క్ అసెంబ్లీ ఎన్నికలనేపథ్యంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాష్ట్రీయ జనతాదళ్ విరుచుకుపడ్డారు. ఆర్జేడీ అధికారంలోకి వస్తే తిరిగి "అటవిక రాజ్యం" చూడాల్సి వస్తుందని ప్రజలను హెచ్చరించారు.బీహార్ మాజీ ముఖ్యమంత్రి రబ్రీ దేవి పాలన గురించి షా విమర్శలు గుప్పించారు.



2

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

ఆదివారం02నవంబర్2025


# ఓదెల విద్యార్థిని వేల్పుల అక్షయకు బంగారు పతకం



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో ఓదెల మోడల్ స్కూల్ ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని వేల్పుల అక్షయ అండర్–19 విభాగంలో బంగారు పతకం సాధించింది. ఈ విజయంతో ఆమె వరంగల్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది.జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరచిన అక్షయను మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ జి.శ్రీనివాస్, పి ఈ టి, కుమారస్వాములు, మరియు ఉపాధ్యాయులు అభినందించారు. అక్షయ భవిష్యత్తులో జాతీయ స్థాయిలో కూడా కీర్తి సాధించాలని ఆకాంక్షించారు.

# ట్రేడర్స్ మేస్త్రీలతో సమావేశం



ఎంపీడీవో జలంధర్ రెడ్డి తహసిల్దార్ దశరథ వలిగొండ నవంబర్ 1 ప్రజా గొంతుక ప్రతినిధి యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతురావు ఆదేశాల మేరకు వలిగొండ మండలంలోని ట్రేడర్స్ మేస్త్రీలతో శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జలంధర్ రెడ్డి తహసిల్దార్ దశరథ సమావేశం నిర్వహించి ఇందిరమ్మ ఇండ్లకు సిమెంటు ఇనుము అలాగే ఇసుక రేట్లను తక్కువ ధరకు సప్లై చేయాలని వారు సూచించారు ఈ సమావేశంలో హౌసింగ్ ఏఈ కిరణ్ హెడ్ కానిస్టేబుల్ పురుషోత్తం ట్రేడర్స్ యజమానులు ఇటుక బట్టి యజమానులు మేస్త్రీలు తదితరులు పాల్గొన్నారు

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో భాగంగా యూసఫ్గూడా బూత్ కమిటీ సమావేశం లో పాల్గొన్న నాగార్జునసాగర్ ఎమ్మెల్యే ...కుందూరు జైవీర్ రెడ్డి



నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: నవంబర్:01 జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో భాగంగా యూసఫ్గూడా బూత్ కమిటీ సమావేశం లో పాల్గొన్న నాగార్జునసాగర్ ఎమ్మెల్యే .....కుందూరు జైవీర్ రెడ్డి శాసన సభ్యులు కుందూరు జయవీర్ గారు, అనుముల మండలపార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్ రెడ్డి గారు, హాలియా మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ మాజీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి గారు మరియు అనుముల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు..



# సింగరేణి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా మణుగూరు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ప్రజా గొంతుక న్యూస్ నవంబర్/1 సింగరేణి ప్రాంత నిరుద్యోగ యువతకు వివిధ ప్రైవేట్ కంపెనీలలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం ఏరియా సింగరేణి సంస్థ ఆధ్వర్యం లో నవంబర్ 9న మెగా ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు ఏరియా జిఎం దుర్గం రామచందర్ శుక్రవారం మీడియా సమావేశంలో తెలిపారు. ఈ మెగా జాబ్ మేళాలో హైదరాబాద్ ప్రాంతానికి చెందిన సుమారు 100 ప్రైవేటు సంస్థల లో వివిధ విభాగాల్లో 3 వేల ఖాళీలు భర్తీ కోసం ఎంపిక జరుగుతుందన్నారు . నిరుద్యోగ యువత హైదరాబాద్ లాంటి నగరాలకు వెళ్లి ఉద్యోగాల కోసం ప్రయత్నాలు చేయడం వ్యయ ప్రయాసలతో కూడుకుని ఉంటోందని, ఈ నేపథ్యంలో పలు కంపెనీల ప్రతినిధులతో మాట్లాడి స్థానికంగా ఉద్యోగ మేళాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. దీనిని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. సింగరేణి సంస్థ లో ఉద్యోగ నియామకాల తో పాటు, నిరుద్యోగ యువత అందరికీ ఏదో ఒక ఉపాధి లేదా ఉద్యోగం కల్పించడం కోసం ఈ తరహా కార్యక్రమాలను సింగరేణి సంస్థ స్వచ్ఛందంగా చేపడు తుందని , ఈ అవకాశాలను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. యువతలో నైపుణ్యాలు పెంచడమే కాకుండా వారికి ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు వీలుగా జాబ్ మేళాలను కూడా ఏర్పాటు చేయిస్తున్నట్లు వివరించారు.

# మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రిలో దారుణం



నల్గొండ జిల్లా ప్రతినిధి ప్రజా గొంతుక న్యూస్:మిర్యాలగూడ, నవంబర్:01 తీవ్ర జ్వరం, ఆయాసంతో చికిత్స పొందుతూ నల్లగొండ జిల్లా మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రిలో ఓ మహిళ మృతిచెందింది. వైద్యుల నిర్లక్ష్యమే ఇందుకు కారణమంటూ బంధువులు ఆసుపత్రి ఎదుట ఆందోళనకు దిగారు. మృతురాలి బంధువులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మిర్యాలగూడ మండలం ముల్కలకాల్వకు చెందిన నాగిళ్ల వెంకటమ్మ(35) తీవ్ర జ్వరం,ఆయాసంతో బాధపడుతూ శుక్రవారం ఉదయం 8గంటలకు ఏరియా ఆస్పత్రికి వచ్చింది. ఓపీ నమోదుచేసుకుని ఆస్పత్రిలో చేర్చుకున్న వైద్యులు ఉదయం 10గంటలకు చికిత్స ప్రారంభించారు. ఈ క్రమంలోఆయాసం ఎక్కువై శ్వాస తీసుకునేందుకు ఇబ్బంది పడుతూ మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో మృతిచెందింది. వైద్యం అందించడంలో ఆలస్యం చేయడంతో వెంకటమ్మ మృతి చెందినట్లు ఆరోపిస్తూ ఆమెబంధువులు ఆస్పత్రి ఎదుట ఆందోళనకు దిగారు. కాగా, భార్యాభర్తల మధ్య మనస్పర్థలతో కొన్నేళ్ల క్రితమేవెంకటమ్మ భర్త విడాకులు తీసుకున్నాడు. ఏడాది వయసునుంచి కుమారుడు ప్రదీప్ ను చదివిస్తూ కూలిపనులు చేసుకుంటూ వెంకటమ్మ ఒంటరిగా 'జీవనం సాగిస్తోంది. ప్రస్తుతం కుమారుడు ఎనిమిదో తరగతిచదువుతున్నాడు. ఇటీవల ఆరోగ్యం క్షీణించడంతో ప్రైవేటు ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకునే ఆర్థిక స్థోమతలేక కుమారుడితో కలిసి ఏరియా ఆస్పత్రికి వచ్చింది. తల్లి అకాల మరణంతో కుమారుడు ఒంటరయ్యాడు.అమ్మ ఇబ్బంది పడుతున్నా పట్టించుకోలేదు: కుమారుడు ప్రదీప్‌రెండు గంటపాటు అమ్మ ఇబ్బందిపడుతున్నా ఎవరూ పట్టించుకోలేదంటూ వెంకటమ్మ కుమారుడుప్రదీప్ కన్నీటిపర్యంతమయ్యాడు. నలతగా ఉన్న అమ్మకు వైద్యం చేయించేందుకు ఓపీ తీసుకుంటే 5వనంబరదికి తీసుకెళ్లమన్నారని, ఆ తర్వాత ఎవరూ పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తంచేశాడు. అమ్మ, నాన్నలిద్దరూ దూరమైన తనకు దిక్కెవరంటూ ప్రదీప్ విలపించటంతో అక్కడివారంతా కంటతడిపెట్టారు.ఆసుపత్రిలో సరిపడా సిబ్బంది లేక పేషెంట్లు చాలా ఇబ్బంది పడుతున్నారు.జనరల్ వార్డులో పేషెంట్ల సంఖ్య 50నుండి 60 మందికి ఒక్కరే వైద్యం అందించడం వల్ల సరిపడ స్టాఫ్ లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని హాస్పిటల్ లో పడిగాపులు కాయలేక ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు చాలా ఎక్కువే పేషెంట్లకు సరిపడ వైద్య సిబ్బందినీ అధికారులు ఏర్పాటు చేయాలని పేషెంట్లు కోరుకుంటున్నారు

# ఇటీవలే అధిక వర్షాల నేపథ్యంలో ఉద్యాన పంటలలో రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలు




కామారెడ్డి ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి. కరుణాకర్ప్రస్తుతం జిల్లాలో చోటు చేసుకుంటున్న అధిక వర్షాల కారణంగా పంటల నష్టం నివారించేందుకు రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సూచించారు. ముఖ్యంగా ఉద్యాన పంటలు ం కూరగాయలు, పూల పంటలు, మామిడి, అరటి, పనస, చింత, మిరప, టమోటా వంటి పంటల రైతులు ఈ క్రింది సూచనలను పాటించాలన్నారు. సాధారణ సూచనలు: 1. పొలాల్లో నీరు నిల్వ ఉండకుండా వెంటనే కాలువలు ఏర్పరచి నీరు వెలుపలికి వెళ్లేలా చూడాలి.2. వర్షపు నీరు ఎక్కువగా నిలిచే ప్రాంతాల్లో తాత్కాలిక డ్రైనేజీ ఏర్పాట్లు చేయాలి.3. వర్షం తగ్గిన తర్వాత తడి నేలపై యంత్రసామగ్రిని ఉపయోగించడం నివారించాలి.4. ఆకులు తడిగా ఉన్నప్పుడు ఎరువులు లేదా పురుగుమందులు పిచికారీ చేయరాదు. పంటల వారీ సూచనలు: అరటి పంట: మొక్కలు వాలిపోకుండా మద్దతులు (స్టాకింగ్) ఇవ్వాలి. నీరు నిల్వ ఉండకుండా చూడాలి.పంట: వర్షం ఆగిన వెంటనే పండ్ల కుళ్లను నివారించేందుకు కాపర్ ఆక్సీక్లోరైడ్ (3 గ్రా/లీ) పిచికారీ చేయాలి.టమోటా, మిరప, వంకాయ: నీరు నిల్వ ఉండకపోవాలి. ఫంగల్ వ్యాధులు కనిపిస్తే మాన్కోజెబ్ లేదా కాపర్ ఆధారిత మందులు పిచికారీ చేయాలి.పూల పంటలు: పువ్వులు కుళ్లకుండా నీటి పారుదల వ్యవస్థ సక్రమంగా ఉండేలా చూసుకోవాలి.కొబ్బరి, పపయ: గాలి వేగం ఎక్కువగా ఉన్నప్పుడు మొక్కల చుట్టూ నేల దృఢంగా చేయాలి, వాలకుండా చూడాలి. అత్యవసర సూచనలు: పంట నష్టాన్ని గమనించిన రైతులు వెంటనే స్థానిక వ్యవసాయ అధికారి / ఉద్యాన శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలి.వర్షాల తరువాత పంటలు పునరుద్ధరణకు సంబంధించిన సూచనలు జిల్లా ఉద్యాన శాఖ ద్వారా అందించబడతాయి.రైతులు పంటలను రక్షించుకోవటానికి శాఖల సూచనలు తప్పనిసరిగా పాటించాలని, సహజ విపత్తు వల్ల కలిగే నష్టాన్ని తగ్గించేందుకు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.కూరగాయలు: , టమాట, వంకాయ, ఉల్లి, మిరప, బెండ, తీగ జాతి కూరగాయలలో తీసుకోవలసిన చర్యలు పొలంలో నిలిచిన నీటిని తీసివేయాలిపంట మీద 13-0-45 ఏ 5 గ్రా లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారీ చేయాలిమొక్కలకు మట్టిని ఎగదోయాలి, నిటారుగా పెరిగే మొక్కలకు ఊతమివ్వాలి10 రోజుల వ్యవధిలో రెండు సార్లు యూరియా ద్రావణం ఏ 10 గ్రా / లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారీ చేయాలి, చనిపోయిన మొక్కలను తీసివేసి ఆ ప్రదేశంలో మళ్లి విత్తుట లేదా నారు నాటుట చేపట్టాలి కలుపు నివారణకు అంతర కృషి చర్యలు చేపట్టాలి 19-19-19 ఏ 5 గ్రా లీటరు నీటికి చొప్పున పిచికారీ చేయాలి తరువాత సూక్ష్మపోషక మిశ్రమం ఏ 2.5 గ్రా లీటరు నీటికి చొప్పున పిచికారీ చేయాలి, మిరపలో 10 గ్రా యూరియా ం 10 గ్రా చక్కర ఒక లీటరు నీటికి చొప్పున కలిపి వారం వ్యవధితో రెండు సార్లు పిచికారీ చేయాలిమొక్కలు ఎక్కువ కాలం నీటిలో మునిగినట్లైతే మెగ్నీషియం సల్ఫేట్ 5 గ్రా లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారీ చేయాలి, ఇనుము ధాతువు లోపం కనిపించినట్లైతే 50 గ్రా అన్నభేది ం 10 గ్రా నిమ్మఉప్పు 10 లీటర్ల నీటికి చొప్పున కలిపి పంట పై పిచికారీ చేయాలి. ఆకు మచ్చ, బూడిద బూజు తెగుళ్ల నివారణకు కార్బన్డజిమ్ ం మాంకోజెబ్ 2.5 గ్రా లీటరు నీటికి చొప్పున కలిపి వారం వ్యవధితో రెండు సార్లు పిచికారీ చేయాలి. కాయ తొలుచు పురుగుల నివారణ కోసం నోవాల్యూరాన్ 0.75 %ఎశ్రీ% లీటరు నీటికి చొప్పున లేదా థయోధికార్బ్ 1 గ్రా లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారీ చేయాలి. బాక్టీరియా ఆకు మచ్చ తెగులు , కోనోఫోరా ఎండు తెగులు నివారణకు కాపర్ ఆక్సీ క్లోరైడ్ 30 గ్రా ం ప్లాంటమైసిన్ 1 గ్రా 10 లీటర్ల నీటికి చొప్పున కలిపి పిచికారీ చేయాలి., కాయ కుళ్ళు, పక్షి కన్ను తెగులు నివారణకు ప్రొపికోనజోల్ 1 %ఎశ్రీ% లీటరు నీటికి లేదా డైఫెంకోనజోల్ 0.5 %ఎశ్రీ% లీటరు నీటికి చొప్పున కలిపి వారం వ్యవధితో రెండు సార్లు పిచికారీ చేయాలి.బంతి:, నారు దశలో : కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3 గ్రా/లీ (లేదా) కార్బెండజిమ్ %-% 2 గ్రా/లీటర్ లేదా క్యాప్టాన్ ఏ 2 గ్రా స్ప్రే (లేదా) మొక్క మొదలులో పోయాలి.ఈ సందర్భంగా కలెక్టర్ రైతులకు పలు సూచనలు, సలహాలు చేశారు.

# పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని హాలియా పట్టణ కేంద్రంలో భిక్షాటన నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకత్వం





నల్గొండ జిల్లా ప్రతినిధి/ ప్రజా గొంతుక న్యూస్: నవంబర్:01 సాగర్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు నల్లవెల్లి జగదీష్ కోరే రమేష్ మాట్లాడుతూ.హాలియా భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నాగార్జునసాగర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈరోజు హాలియా పట్టణ కేంద్రంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని చెప్పేసి షాప్ టు షాప్ భిక్షాటన నిర్వహించి ర్యాలీ తీయడం జరిగింది.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా కూడా ఇంతవరకు విద్యార్థులకి స్కాలర్షిప్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయలేదని అన్నారు, పేద మధ్యతరగతి విద్యార్థులు ఫీజులు కట్టలేక ప్రవేట్ కళాశాలకు వెళ్లలేక అనేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఉంది అదేవిధంగా ప్రైవేట్ కళాశాల యజమాన్యాలు వారి యొక్క కోర్స్ ముగిసిన తర్వాత స్కాలర్షిప్ ఫీజు రీఎంబర్స్మెంట్ రాలేదని చెప్పేసి విద్యార్థుల దగ్గర నుండి డబ్బులు కడితేనే సర్టిఫికెట్లు ఇస్తాం అన్న పరిస్థితి ఉంది పేద మధ్యతరగతి విద్యార్థులు చదువుతున్నటువంటి కళాశాలలో వారికి స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని వారు ఈ యొక్క కార్యక్రమం నిర్వహించారు ఇప్పటికైనా ఈ ప్రభుత్వం విద్యార్థుల మీద ఏమైనా జాలి కరుణ ఉంటే విద్యార్థులకి న్యాయం చేసి పెండింగ్ లో ఉన్న సుమారుగా 8,200 కోట్ల స్కాలర్షిప్ మరియు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని వారు అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు బుడిగపాక వర్షిత్ కుమార్ శివ నాగరాజ్ వంశీ విష్ణు అజయ్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# పంతులమ్మగా మారిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి...

నల్గొండ జిల్లా ప్రతినిధి/ ప్రజా గొంతుక న్యూస్: నవంబర్:01 నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం తిరుమలగిరి సాగర్ మండలంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని శు క్రవారం ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.విద్యార్థినుల హాజరు, ఉపాధ్యాయుల అటెండెన్స్‌ను ఫేస్ రికగ్నిషన్ యాప్ ద్వారా పరిశీలన...బాగా చదువుకుంటే ఉన్నత స్థాయికి చేరవచ్చు.రెగ్యులర్‌గా




పాఠశాలకు హాజరుకండి అని విద్యార్థినిలకు సూచన.ఉపాధ్యాయులకు పాఠశాల నిర్వహణ, విద్యార్థినుల ఆరోగ్యం, భోజనం, పరిశుభ్రతపై శ్రద్ధ వహించాలని ఆదేశాలు.9వ తరగతి గదిలోకి వెళ్లి బయో సైన్స్, ఇతర సబ్జెక్టులు, జనరల్ నాలెడ్జ్‌పై విద్యార్థినిలతో ప్రశ్నోత్తరాలు.మంచి ఆహారం తీసుకుంటూ ఆరోగ్యంగా ఉండండిచదువుతో మీ కాళ్లపై మీరు నిలబడండి...జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠివెంట మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, డీఈఓ బిక్షపతి, ప్రిన్సిపల్ కవిత తదితరులు పాల్గొన్నారు.

# మల్లారం గ్రామం లోఅయ్యప్ప పీఠం

## లో ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ

కన్నుల పండుగ గా అయ్యప్ప అభిషేక కార్యక్రమం తిలకించిన అయ్యప్ప భక్తులు ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిది అద్దంకి నరసింహారవు శబరిమలలో చేసిన విధంగా అయ్యప్ప కి పంచమృతాలతో అభిషేక కార్యక్రమం కనులపండుగగా తిలకించిన భక్తులు తల్లాడ మండలం మల్లారం గ్రామం లో అయ్యప్ప పీఠం లో కటికి. కిరణ్ కుమార్ తమ్ముడు సీతారామయ్య వీరి ఇద్దరి ఆధ్వర్యంలో అయ్యప్ప పడి పూజ కార్యక్రమం చాలా ఘనంగా



జరిగింది.శబరిమల వెళ్ళలేని భక్తులకు వారి కోరిక నెరవేరింది.అక్కడ అయ్యప్ప కి పంచామృతాలతో ఏ విధంగా అయితే అభిషేకం జరుగుతుందో సాక్షాత్తు అదేవిధంగా మల్లారం పీఠం లో అయ్యప్ప పడి పూజ కార్యక్రమం,అభిషేకం జరిగింది. అర్చకులు సతీష్ శర్మ ఆధ్వర్యంలో, పూజ కార్యక్రమం నిర్వహించారు.అయ్యప్ప కి పంచామృతాలతో అభిషేకం, అయ్యప్ప ను దర్శనం చేసుకునేటప్పుడు ఎక్కే 18 మెట్ల పై పడి వెలిగించి, శబరిమల వెళ్లి అయ్యప్ప ని కనివి తీర చూసినంత అంత గొప్పగా ఆ పడి పూజ మహోత్సవం జరిగింది.అయ్యప్ప పాటలు పడుతూ స్వాములు భజన చేస్తూ, పేట తుల్లి అడినారు. మల్లారం అయ్యప్ప పీఠం పెట్టి నేటికీ 10 వసంతాలు పూర్తిచేసుకుని 11 వ వసంతంలోకి అడుగు పెట్టడం జరిగింది. గురుస్వామి ఎర్రి నరసింహారావు, ధనకొండ క్రిష్ణయ్య స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప పీఠం చాలా చక్కగా స్వాములు 41 రోజులు దీక్ష చేస్తూ ఒకటే రోజు ఇరుముడి కట్టించుకొని శబరిమల యాత్ర కి బస్సు లో బయలు దేరి వెళ్తారు. అనేక తీర్థ యాత్రలు కన్నె స్వాములు కి ఒక వారం పాటు దేవాలయాలు అన్ని దర్శనం చెంచుకొని వస్తారు.ఈ కార్యక్రమం లో గురు స్వాములు ఎర్రి. నరసింహారావు, బెల్లం కొండ. శ్రీనివాసరావు, దుగ్గి దేవర తిరుపతిరావు, కటికి. కాంతారావు, గుడిపల్లి. సత్యం, భూక్యా. బాలయ్య, కొమ్మినేని. రామయ్య, తదితరులు స్వాములు పాల్గొన్నారు.

# పీఎం హర్ ఘర్ బిజిలి యోజన సోలార్ కు 5000.జనాభా గల గ్రామాలను ఎంపిక చేయాలి

ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి. కరుణాకర్ పీఎం సూర్యఘర్ ముఫ్తీ బిజిలి యోజన - మోడల్ సోలార్ విలేజ్ పథకం భాగంగా మోడల్ సోలార్ గ్రామం ఎంపిక కోసం కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి కమిటీ ఏర్పడింది .ఈ పథకం ద్వారా దేశంలోని ప్రతి



జిల్లాలో ఒక మోడల్ సోలార్ గ్రామాన్ని స్థాపించడం లక్ష్యంగా పెట్టుకుందని, మార్గదర్శకాల ప్రకారం, ఒక గ్రామం ఎంపికకు అర్హత పొందాలంటే 5000 కంటే ఎక్కువ జనాభా కలిగి ఉండాలన్నారు (తాజా జనాభా లెక్కల ప్రకారం). ఈ నిబంధనల మేరకు, కామారెడ్డి జిల్లాలోని ఎంపికకు 18 అర్హతగల గ్రామాలు పోటీకి అర్హత పొందాయి.పోటీ కాలం ముగిసిన అనంతరం అన్ని గ్రామాలలో అత్యధిక సోలార్ వ్యవస్థ శక్తి కలిగిన గ్రామం జిల్లాకు మోడల్ సోలార్ గ్రామంగా ఎంపిక అవుతుంది. పోటీ కాలం పూర్తయిన తర్వాతసూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం కింద మోడల్ సోలార్ విలేజ్ కామారెడ్డి జిల్లాలోని భిక్నూర్ గ్రామం ఎంపికైనట్లు కలెక్టర్ శ్రీ ఆశిష్ సంగ్వాన్ తెలిపారు.ఈ పథకంతో అన్ని రకాల ప్రభుత్వ భవనాలకు ఉచిత%శీ%ఘూ సౌర విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేయబడ్డాయి. మార్గదర్శకాల ప్రకారం, సోలార్ గ్రామ మార్గదర్శకాలకు అనుగుణంగా వివరణాత్మక ప్రాజెక్ట్ నివేదిక (%ఞూ=%) తయారు చేయాలని సౌర శక్తికి సంబంధించిన అధికారులను ఆదేశించారు. డిపిఆర్ ఆమోదం పొందిన సంవత్సరంలోపు ప్రాజెక్టులు పూర్తిగా అమలు అయ్యేలా చూసుకోవాలని,కామారెడ్డి జిల్లా స్థాయి కమిటీ క్రమం తప్పకుండా పర్యవేక్షించాలి ఆయన తెలిపారు



# మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుని పరామర్శించిన నల్గొండ ఎంపీ.. కుందూరు రఘువీర్ రెడ్డి

నల్గొండ జిల్లా ప్రతినిధి/ ప్రజా గొంతుక న్యూస్: నవంబర్:01మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు యొక్క తండ్రి సత్యనారాయణ మంగళవారం రోజున మరణించిన నేపథ్యంలో ఈ రోజు కోకాపేట క్రిన్స్ విల్లాస్ లోని సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. హరీష్ రావుని పరామర్శించి తమ సానుభూతిని తెలవడం జరిగింది.. వారి వెంట రమ్య రావు కూడా ఉన్నారు.



# లోకల్ బాడి అదనపు కలెక్టర్ (ఏసీల్బ్) ఇంచార్జి గా మదన్ మోహన్ .

కామారెడ్డి ప్రజాగొంతుక. ప్రతినిధి కరుణాకర్ జిల్లా రెవెన్యూ అధికారి గా విధులు నిర్వహిస్తున్న మదన్ మోహన్ కు ఇంచార్జి లోకల్ బాడి అదనపు కలెక్టర్ గా బాధ్యతలు అప్పగించిన జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ .ఈ సందర్భంగా మదన్ మోహన్ అదనపు కలెక్టర్ లోకల్ బాడి బాధ్యతలను శనివారం స్వీకరించినందున జిల్లా కలెక్టర్ గారిని మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క ను అందించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పై ప్రత్యేక శ్రద్ధ వహించి జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి నిర్మాణ పనుల్లో ఎలాంటి లోటుపాట్లు కు తావులేకుండా వంద శాతం పనులు జరిగేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని తెలిపారు.



# తల్లాడ ఏఎస్సై జేవిఆర్ పదవి విరమణ సన్మానం..

జేవిఆర్ సేవలను కొనియాడిన తల్లాడ ఎస్సైవి2 వెంకటేష్.. ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిది అద్దంకి నరసింహారావు తల్లాడ పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐ గా విధులు నిర్వహించిన జేవియర్ పదవి విరమణ కార్యక్రమం ఇప్పుడే వచ్చిన శుక్రవారం రాత్రి తల్లాడ పోలీస్ స్టేషన్ లో చేపట్టారు. ఈ సందర్భంగా తల్లాడ ఎస్సై-2 వెంకటేష్ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. తల్లాడ ఎస్సై వెంకటకృష్ణ ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో జేవిఆర్ దంపతులను శాలువాలు, పూలమాలలతో సన్మానించి సత్కరించారు. అనంతరం వెంకటేష్ మాట్లాడుతూ జేవియర్ విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేశారని గుర్తు చేశారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని సిబ్బంది పనిచేయాలని సూచించారు. పదవీ విరమణ ఉద్యోగంలో భాగమైనప్పటికీ ఎవరైనా చేయాల్సిందేనని, ఆయన శేష జీవితం ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ హెడ్ పోలీస్ కానిస్టేబుల్ చెన్నారావు , శశిధర్, వెంకటేశ్వరావు, కానిస్టేబుల్ శ్రీనివాసరావు, మురళీ, రామకృష్ణ, రంజిత్, హరి, నరేష్, రాధాకృష్ణ, పాల్గొన్నారు.





# కమర్షియల్ టాక్స్ డిపార్ట్మెంట్ వద్ద రెంటల్ వాహన డ్రైవర్ల ధర్నా

10 నెలలుగా బకాయిలు చెల్లించకపోవడంతో ఆందోళన ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :- కమర్షియల్ టాక్స్ డిపార్ట్మెంట్‌కు రెంటల్ వాహనాలతో సేవలందిస్తున్న డ్రైవర్లు గత 10 నెలలుగా తమ బకాయిలు అందకపోవడంతో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో వారు డిపార్ట్మెంట్ హెడ్ ఆఫీస్ ముందు నిరసన చేపట్టి ధర్నా నిర్వహించారు. డ్రైవర్లు మాట్లాడుతూ, ప్రభుత్వం తమ సమస్యలను పూర్తిగా పట్టించుకోకపోవడం వల్ల కుటుంబాలు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. "రోజువారీ ఖర్చులు, పిల్లల స్కూల్ ఫీజులు, కుటుంబ అవసరాలు కూడా తీర్చుకోలేని పరిస్థితి. ఇంతకాలం సేవలు అందించాం, కానీ ఇప్పటికీ బకాయిలు విడుదల కాలేదు. మానవతా దృక్పథంతో ప్రభుత్వం వెంటనే బకాయిలను విడుదల చేసి మా కుటుంబాలను కాపాడాలి" అని వారు విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సేవలను నిలిపివేసేలా ఖచ్చితమైన ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు."ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రంలోని అన్ని శాఖలకు సేవలందిస్తున్న రెంటల్ వాహనాలను నిలిపివేస్తాం" అని నేతలు స్పష్టం చేశారు. డ్రైవర్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# డెటాల్ తాగి ఆత్మహత్య ప్రయత్నానికి పాల్పడిన విద్యార్థిని పరామర్శిస్తున్ననల్ల శ్రీకాంత్‌జాంభవ్

నల్గొండ జిల్లా ప్రతినిధి/ ప్రజా గొంతుక న్యూస్: నవంబర్:01 నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం లోని పెంచికల్ పహాడ్ గురుకుల పాఠశాలలో పదవ తరగతి



చదువుతున్న విద్యార్థి సభవత్ మాధవి శుక్రవారం రాత్రి డెటాల్ తాగిన విద్యార్థిని దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు,అని విషయం తెలుసుకున్న దేవరకొండ నియోజకవర్గం జాగృతి యువజన విభాగనాయకులు నల్ల శ్రీకాంత్ జాంభవ్, హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించి, విద్యార్థికి మెరుగైన వైద్యం అందించాలని వైద్య బృందానికి తెలిపారు,విద్యార్థి మాధవి ఆత్మహత్యానికి గల కారణాలు తెలుసుకొని, అధికారుల వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలుగా కావస్తున్న, విద్యా వ్యవస్థ పై నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని, ఇకనైనా రాష్ట్ర విద్యార్థుల పట్ల శ్రద్ధ చూపించాలని కోరారు, తీవ్రత వేధింపులకు భయపడి విద్యార్థిని ఆత్మహత్య యత్నం చేసిందని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. తెలంగాణ జాగృతి సంఘం అండగా ఉంటుందని, హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో జాగృతి నాయకులు హర్షవర్ధన్ రెడ్డి, రాము నాయక్, శివ గౌడ్, తదితరులు పాల్గొన్నారు..

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్కు మద్దతు

ప్రఫోల్ రామ్ రెడ్డి టీయువజేఏసీ రాష్ట్ర అధ్యక్షులు హైదరాబాద్ నవంబర్ 1 ప్రజా గొంతుక డెస్క్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నవీన్ యాదవ్ కు తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ



మద్దతు ప్రకటించింది రాష్ట్ర అధ్యక్షులు ప్రఫుల్ రామ్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ప్రచార కార్యక్రమం చేపట్టారు ప్రతి ఇంటి తిరుగుతూ నవీన్ యాదవ్ కు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు గతంలో బీఆర్ఎస్ ఉద్యమకారులను మోసం చేసినందున అలాగే బీజేపీ ఉద్యమకారుల గురించి పట్టించుకోనందున మేనిఫెస్టో పెట్టిన కాంగ్రెస్ పార్టీకి ఉద్యమకారులు పూర్తి మద్దతు ఉంటుందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో టీయు జేఏసీ అన్ని జిల్లాల నుండి తరలివచ్చిప్రచారంలో పాల్గొనడం జరిగింది

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం02నవంబర్2025

# మ్నెంతా తుఫానుకు దెబ్బతిన్న మిరప తోటలను పరిశీలించిన ఉద్యానవన శాఖ అధికారి

ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిది అద్దంకి నరసింహారావు తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో మెంతా తుఫాను ప్రభావంతో తీవ్రంగా దెబ్బతిన్న మిరప తోటలను ఈరోజు ఉద్యానవన శాఖ హార్టికల్చర్ అధికారిణి హెచ్ ఈ ఓ వినోద పరిశీలించారు. ఈ సందర్భనలో రైతులతో పాటు భాజపా నాయకులు ఆపతి వెంకట రామారావు కూడా పాల్గొని తుఫాను ప్రభావిత తోటలను పరిశీలించారు.తుఫాను తీవ్రత వలన అన్నారుగూడెం మరియు పరిసర గ్రామాల్లో మిరప తోటలు నేల వాలిపోయి రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆపతి వెంకట రామారావు జిల్లా ఉద్యానవన శాఖ అధికారి మధుసూదన్ కి ఫోన్ ద్వారా తెలియజేశారు. ప్రస్తుతం రైతులు కూలీలను పెట్టి తోటలను తిరిగి నిలబెట్టే పనిలో నిమగ్నమై ఉన్నారని, దీనివల్ల వారికి అదనపు ఖర్చులు వస్తున్నాయని ఆయన వివరించారు."మిరప తోటలు తిరిగి పుంజుకుంటాయో లేదో తెలియని పరిస్థితి నెలకొందని తెలిపారు. ప్రభుత్వం అన్ని మిరప తోటలను విస్తృతంగా పరిశీలించి, ప్రతి ఎకరానికి తగిన నష్టపరిహారం రైతులకు అందించాలని మా విజ్ఞప్తి" అని ఆపతి వెంకట రామారావు పేర్కొన్నారు.ఉద్యానవన శాఖ అధికారి మధుసూదన్ రైతుల సమస్యలను సానుకూలంగా విని, ప్రభుత్వానికి తక్షణ నివేదిక పంపిస్తామని హామీ ఇచ్చారు.ఈ



తోటల పరిశీలన కార్యక్రమంలో బీరెల్లి సామేలు, తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు, పిన్ని వీరయ్య, బొబ్బిళ్ళ వెంకటేశ్వరరావు, గోవిందు సురేష్, గోవిందు బాబు, విసన్నపల్లి వెంకటి, మల్లేడి రామారావు,బట్టు జనార్ధన్, సుదర్శన్, ప్రకాశం, బీరెల్లి సుధాకర్ తదితర రైతులు పాల్గొన్నారు.

# ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ బిఎస్.ఎ సమావేశం

భువనగిరి నవంబర్ 1 ప్రజా గొంతుక ప్రతినిధి భువనగిరి జిల్లా కేంద్రంలో బార్ అసోసియేషన్ హాల్లో నిర్వహించిన ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ భారతీయ సాక్ష అభినయం బీఎస్ఎల పై జరిగిన సదస్సును శనివారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జయరాజు క్లాస్ బోధించి ప్రారంభించారు ఈ




కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది గంట విద్యాసాగర్ రెడ్డి ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకటరెడ్డి జిల్లా అధ్యక్షులు బొల్లెపల్లి కుమార్ నాగారం అంజయ్య కుక్కదువు సోమయ్య తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ఎంపీడీవో మహేష్ కు సన్మానం

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు గుర్రంపోడు ఎంపిడిఓ గా నూతన బాధ్యతలు స్వీకరించిన జి మహేష్ ను టీఎన్జీవో నాయకులు శనివారం




ఎంపీడీఓ కార్యాలయం లో ఘనంగా సన్మానించారు టీ ఎన్ జీ వో పంచాయతీ సెంట్రల్ ఫోరమ్ జిల్లా కార్యదర్శిగుండగొని సతీష్ ఎంపీవో నాగరాజు శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానం చేశారు కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

# బ్లాక్ మెయిల్ జర్నలిజాన్ని సహించేది లేదు

. మధిర ప్రధాన ప్రెస్ క్లబ్...ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుప్రజలను అధికారులను బ్లాక్ మెయిల్ చేసే నకిలీ జర్నలిస్టులపై అధికారులు తీసుకునే చట్టపరమైన చర్యలను తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని మధిర ప్రధాన ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారులు కొంగర మురళి మిరియాల శ్రీనివాసరావు గౌరవ అధ్యక్షులు మక్కెన నాగేశ్వరరావు అధ్యక్ష కార్యదర్శులు పాగి బాలస్వామి





చేకూరి వినోద్ అన్నారు. శనివారం స్థానిక భవాని హొటల్లో ప్రెస్ క్లబ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రజల సమస్యలపై స్పందించి వార్తలు రాసేవారికి అండగా ఉంటామన్నారు. ప్రజలను బ్లాక్ మెయిల్ చేసే నకిలీ జర్నలిస్టులపై అధికారులు తీసుకునే చర్యలకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. వర్కింగ్ జర్నలిస్టుల ప్రతిష్టను కాపాడాల్సిన బాధ్యత మధిర ప్రధాన ప్రెస్ క్లబ్ పై ఉందని వారు తెలిపారు. కార్తీక మాసం సందర్భంగా ఈనెల 9వ తారీఖున మధిర ప్రధాన ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో విహారయాత్రకు వెళ్లాలని నిర్ణయం తీసుకున్నట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో కోశాధికారి పల్లపోతు ప్రసాదరావు, ఉపాధ్యక్షులు సుంకర సీతారాం రావూరి కృష్ణ ప్రసాద్ సహాయ కార్యదర్శి దుబాసి రాజేష్ ప్రచార కార్యదర్శి వేముల నవీన్ కుమార్ తలారి రమేష్ కటికల శ్యామ్ చల్లా శ్రీనివాస్ రెడ్డి సభ్యులు వి. రామారావు చావా నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# హైదరాబాదులో అడ్వకేట్ మస్తాన్ రావు శతజయంతి వేడుకలు

ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించిన కుటుంబ సభ్యులు మస్తాన్ రావు ఆశలను ముందుకు కొనసాగిస్తాం కుటుంబ సభ్యులు (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 1:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో కీర్తి శేషులు రామకృష్ణ ప్రసాద్ కుటుంబ సభ్యులు, మాట్లాడుతూ.. గుంటూరు జిల్లా కోర్టు ప్రముఖ అడ్వకేట్ దివంగత పొన్నేకంటి. మస్తాన్రావు శతజయంతి ఉత్సవాలు ఘనంగా హైదరాబాద్ లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా.. కుటుంబ సభ్యులు మాట్లాడుతూ పేదల పెన్నిధి న్యాయానికి ప్రతినిధి మానవతావాది అయినటువంటి పొన్నెకంటి మస్తాన్ రావు. ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని.. ఎల్లవేళలా ఎందరో జూనియర్ అడ్వకేట్ లు ముందుకు సాగాలని... కుమారులు విజయ గోపాల్, మురళీధర్, సుబ్బారావు, అప్పారావు, మల్లికార్జున రావు, కుమార్తె శ్రీ పద్మ మాణిక్యం,ఈ యొక్క కార్యక్రమంలో ఆయన మనవాళ్ళు మనవరాలు మరియు కుటుంబ సభ్యులు అయిన సేవలను కొనియాడారు.

# మియాపూర్ లో ఐదంతస్తుల అక్రమ భవనం కూల్చివేసిన హైడ్రా అధికారులు

శేరిలింగంపల్లి ప్రతినిది, నవంబర్ 01 (ప్రజాగొంతుక) : అక్రమ నిర్మాణాలపై హైడ్రా దూకుడుగా వ్యవహరిస్తోంది. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదుల మేరకు తాజాగా శనివారం నాడు మియాపూర్‌లో ప్రభుత్వ స్థలంలో నిర్మించిన 5 అంతస్తుల భవనాన్ని హైడ్రా కూల్చివేసింది. ప్రభుత్వ స్థలాలను




ఆక్రమించి, నకిలీ రికార్డులతో నిర్మాణాలు చేపట్టిన వారిపై హైడ్రా కఠిన చర్యలు తీసుకుంటోంది. ఇదిలా ఉంటే శుక్రవారం నాడు పోచారంలో రూ.30 కోట్ల విలువైన ప్రభుత్వ స్థలాన్ని కూడా హైడ్రా కాపాడింది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు.. శనివారం నాడు నగరంలోని పలు ప్రాంతాల్లో హైడ్రా కూల్చివేతలకు దిగింది. దీనిలో భాగంగా సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మున్సిపల్ పీజేఆర్ కాలనీ, మియాపూర్ సరిహద్దు ప్రాంతంలో హైడ్రా కూల్చివేతలకు దిగింది. చందానగర్-అమీన్‌పూర్ బార్డర్ పరిధి ప్రాంతాల్లో శనివారం ఉదయం నుంచి హైడ్రా కూల్చివేతలు మొదలయ్యాయి. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదుల మేరకు విచారణ మొదలుపెట్టిన హైడ్రా.. మియాపూర్‌లోని సర్వే నంబర్ 100లో భారీగా అక్రమ నిర్మాణాలు జరిగాయని గుర్తించింది. ఆక్రమణదారులు సర్వే నంబర్ మార్చి హెచ్ఎండీఏ ఏర్పాటు చేసిన కంచెను తొలగించి మరీ ఇక్కడ నిర్మాణాలు చేపట్టారు. అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని సర్వేనెంబర్ 100లో 307, 308 పేరిట దొంగ రికార్డులు సృష్టించి నిర్మాణాలు జరిపారు. ఐదంతస్తుల అపార్ట్ మెంట్ నిర్మించారు. దీని గురించి స్థానికులు ప్రజావాణిలో ఫిర్యాదు చేయడంతో హైడ్రా రంగంలోకి దిగింది. ఇవి అక్రమ నిర్మాణాలుగా తేలడంతో అధికారులు కూల్చివేశారు.

# పెద్ద ఎత్తున ఫోన్లు రికవరీ కావడం సంతోషకరం. జిల్లా అదనపు ఎస్పీ మహేందర్..

ప్రజాగొంతుక( పాపన్నపేట నవంబరు 1)పాపన్నపేట పోలీస్ స్టేషన్ పరిధిలో పెద్ద ఎత్తున ఫోన్లు రికవరీ కావడం సంతోషకరమని జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ అన్నారు.శనివారం పాపన్నపేట పోలీస్ స్టేషన్ పరిధిలో అక్టోబర్ మాసంలో రికవరీ ఆయన 30 ఫోన్లను శనివారం బాధితులకు అందజేశారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ...రికవరీ ఆయన ఫోన్లు విలువ సుమారు 5.05లక్షలు ఉంటుందన్నారు.ఠాణా పరిధిలో ఇప్పటి వరకు 381ఫోన్లు రికవరీ అయినట్లు పేర్కొన్నారు.సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఇప్పటి





వరకు చాలా ఫోన్లు రికవరీ అయినట్లు తెలిపారు.ఫోన్లు రికవరీ అవడం చాలా సంతోషకరమని చెప్పారు.ఎక్కడైనా ఫోన్ పోగొట్టుకున్న వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని సూచించారు.పోలీసు అధికారులు, సిబ్బంది కృషి అభినందనీయమన్నారు.మెదక్ డీఎస్పీ ప్రసన్నకుమార్, రూరల్ సీఐ జార్జ్, ఎస్సై శ్రీనివాస్ గౌడ్, పోలీసు కానిస్టేబుళ్లు నానుసింగ్, బస్వరాజు, హఫీజ్, తదితరులున్నారు.

# రాజీ మార్గమే రాజ మార్గం

జగిత్యాల జిల్లా నవంబర్ 1 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణం లో ఈ నెల 15 న నిర్వహిస్తున్న స్పెషల్ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని మెట్ పల్లి సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు పిలుపునిచ్చారు. శనివారం ఆయన మెట్ పల్లి డివిజన్ పోలీసులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజీకి ఆస్కారం ఉన్న పలు క్రిమినల్ కేసుల్ని పోలీస్ స్టేషన్ల వారీగా గుర్తించి, వాటిని లోక్ అదాలత్ లో డిస్పొ చేయడానికి ప్రతి స్టేషన్ హౌజ్ అధికారి కృషి చేయాలని





కోరారు. ప్రతి లోక్ అదాలత్ లాగానే ఈసారీ కూడా మెట్ పల్లి కోర్టు పరిధిలో అత్యధిక కేసుల పరిష్కారం కోసం పోలిసులు, న్యాయవాదులు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో లో కోరుట్ల జూనియర్ సివిల్ జడ్జి కె. పావని, మెట్ పల్లి జూనియర్ సివిల్ జడ్జి యన్. అరుణ్ కుమార్, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెర్లపల్లి ఆనంద్ గౌడ్, డియస్పి రాములు, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, సీఐ వి. అనిల్ కుమార్, ఎస్సైలు పి. కిరణ్ కుమార్, యం. చిరంజీవి, ఎ. అనిల్, నవీన్, రాజు, శ్రీధర్, న్యాయవాదులు ఒజ్జెల శ్రీనివాస్, పడిగేలా శ్రీనివాస్, గజేల్లి రామ్ దాస్, మన్నె గంగాధర్, ద్యావని సత్యనారాయణ మరియు కోర్టు డ్యూటీ పోలిసులు పాల్గొన్నారు.

# ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓటమి ఖాయం : కొమిరిశెట్టి సాయిబాబా

శేరిలింగంపల్లి ప్రతినిధి, నవంబర్ 01 (ప్రజాగొంతుక) : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ ఓటమి ఖాయమని శేరిలింగంపల్లి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా షేక్‌పేట్ డివిజన్ లోని వివేకానంద నగర్




కాలనీలో శనివారం మెదక్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు పద్మా దేవేందర్ రెడ్డి, ఎల్లారెడ్డి మాజీ శాసనసభ్యులు సురేంద, కరీంనగర్ మాజీ జడ్పీ చైర్మన్ తుల ఉమా, స్థానిక నాయకులతో కలిసి కొమిరిశెట్టి సాయిబాబా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల ప్రజలు సంక్షేమ పథకాలు అంది సంతోషంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ప్రజలకు కష్టాలు నెలకొల్పిందని గుర్తు చేశారు. మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామన్నారు, పెన్షన్ పెంచుతామని మోసం చేశారనీ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల పొట్ట కొట్టిందని అన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీ మాగంటి సునీత గోపినాథ్‌ను గెలిపించాలని ఈ సందర్భంగా కోరారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




# మహా చండీ హెూమంలో పాల్గొన్న కార్పొరేటర్ రాగం



శేరిలింగంపల్లి ప్రతినిది, నవంబర్ 01 (ప్రజాగొంతుక) గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నేతాజీనగర్ కాలనీలోని శ్రీ సాయి బృందావన క్షేత్రంలో శ్రీ స్వామి సిద్ధయోగి ప్రత్యేక్ష పర్యవేక్షణలో నిర్వహించిన రుద్ర సహిత మహా చండీ హెూమంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ సాయిబాబాను దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చండి హెూమం భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరిగిందని అన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని సాయిబాబా ను ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పురం విష్ణువర్ధన్ రెడ్డి, ప్రవీణ్, స్థానిక కాలనీవాసులు సాయిభక్తులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ ఏ.పీ.జే. అబ్దుల్ కలాం నేషనల్ ఎక్సలెంట్ అవార్డు. 2025 రావడం అభినందనీయమం

సూర్యాపేట జిల్లా కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాతి సవీందర్ కుమార్ ప్రజా గొంతుక న్యూస్, (నవంబర్ 01)సూర్యాపేట:డాక్టర్ ఏ.పీ.జే. అబ్దుల్ కలాం నేషనల్ ఎక్సలెంట్ అవార్డు. 2025 రావడం అభినందనీయమని సూర్యాపేట జిల్లా కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాతి సవేందర్ కుమార్ అన్నారు.తెలంగాణ విశ్వవిద్యాలయం సారంగాపూర్ బీ.ఈడీ. కళాశాలలో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్. ఎస్. రవీందర్ కి అక్టోబర్ 15 న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జన్మదిన సందర్భంగా ప్రతి సంవత్సరము వారు అందించే ప్రతిష్టాత్మకమైన డాక్టర్ ఏ.పీ.జే. అబ్దుల్ కలాం నేషనల్ ఎక్సలెంట్ అవార్డు. 2025 కి ఎంపిక చేశారు. ఇటీవలనే డాక్టర్ రవీందర్ కు ఇంటర్నేషనల్ టీచర్ ఎక్సలెంట్ అవార్డు 2025 అందుకున్నారుత్రేతా యుగ్ ఫౌండేషన్,యూపీ,అయోధ్య వారు అందించే ఈ ప్రతిష్టాత్మకమైన డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం నేషనల్ ఎక్సలెన్స్ అవార్డు 2025 కి ఎంపిక కావడం , రెండు అవార్డులు ప్రతిష్టాత్మకమైన త్రేతా యుగ్ ఫౌండేషన్ నుండి రావడం ఎంతో అభినందనీయమని అని తెలియజేశారు. డాక్టర్ రవీందర్ తెలంగాణ విశ్వవిద్యాలయం సారంగాపూర్ బీఈడీ కళాశాల యందు కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్నారు. అదేవిధంగా కళాశాల ఎన్.ఎస్.ఎస్.– యూనిట్ వన్ ప్రోగ్రామ్ ఆఫీసర్ గా కూడా బాధ్యతలను నిర్వహిస్తున్నారు గతంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం, మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయాల పరిధిలోని బీ.ఈడీ. కళాశాలలో ప్రిన్సిపాల్ గాను, మనోవిజ్ఞాన శాస్త్ర అధ్యాపకుడిగాను వివిధ కోచింగ్ సెంటర్లలో డీ.ఎస్సీ.,మరియు టెట్ సైకాలజీ ఎక్స్పర్ట్ గాను, డైరెక్టర్ గాను పనిచేశారు. తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్(టిపిఏ) నిజామాబాద్ జిల్లా జనరల్ సెక్రెటరీగా కూడా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. వివిధ పోటీ పరీక్షలకు మరీ ముఖ్యంగా డీఎస్సీ టెట్ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులకు మోటివేషన్ ని అందించడం, టీచర్ జాబ్స్ సాధించడానికి సరి అయిన మార్గదర్శకత్వాన్ని అందిస్తున్నారు. గత 23 సంవత్సరాలుగా వారు ఎంతో మంది విద్యార్థులను ఉపాధ్యాయులుగా తీర్చిదిద్దినారు. అంతేకాకుండా సన్ 9 ఎడ్యుకేషన్ యూట్యూబ్ ఛానల్ ద్వారా విద్యార్థులకు కావలసిన విద్యా సమాచారాన్ని, పోటీ పరీక్షల సమాచారాన్ని, టెట్ డీ.ఎస్సీ. పరీక్షలకు ప్రిపేర్ అయ్యేవారికి సైకాలజీ పాఠాలను కూడా తమ ఛానల్ ద్వారా అందిస్తున్నారు. డాక్టర్ రవీందర్ కి ఈ అవార్డు రావడం పట్ల తమ తల్లిదండ్రులు సిగ లక్ష్మయ్య, మణెమ్మ, సతీమణి స్వరూపారాణి, సోదరి గోపగాని ఉషశ్రీ, ,సూర్యాపేట మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకట్ నారాయణ , సూర్యాపేట జిల్లా కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాతి సవేందర్ కుమార్ గారు, సోదరులు పృథ్వి కుమార్, దుర్గాప్రసాద్, రాజేశ్వరి అభినందనలు తెలియజేస్తూ, ఎన్నో అవార్డులు రావాలని ఆకాంక్షించారు.







# మధిర లోతట్టు ప్రాంతాల వరద

## ముంపు శాశ్వత పరిష్కారానికి చర్యలు

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి.... ప్రజా గొంతుక న్యూస్ మధిర //ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర :: వర్ష ప్రభావంతో వరద చేరే లోతట్టు ప్రాంతాల ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించి శాశ్వత పరిష్కారానికి పకడ్బందీ చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదేశాల మేరకు మధిర పట్టణం మున్సిపాలిటీ పరిధిలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. వర్షం కురిసినప్పుడు జలమయం అయ్యే కాలనీలు, వరద ఇబ్బంది పడే లోతట్టు ప్రాంతాలను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులతో కలిసి సందర్శించారు. మధిర మున్సిపాలిటీలోని హనుమాన్ నగర్, ముస్లిం కాలనీ లను క్షేత్రస్థాయిలో కాలినడకన తిరిగుతూ వరద ప్రభావ పరిస్థితులను పరిశీలించారు. లోతట్టు ప్రాంతాల వరద ముంపుకు శాశ్వతంగా సమస్యలు పరిష్కారానికి టౌన్ మ్యాప్ లను పరిశీలిస్తూ అధికారులకు అదేశాలు ఇచ్చారు. స్థానిక ప్రజలతో కలెక్టర్ మాట్లాడి వర్షం తో జరిగే ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.స్టామ్ వాటర్ డ్రెయిన్లు రోడ్డు వెడల్పు పెంచాలని ప్రజలందరూ దీనికి సహకరిస్తే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నిధులు మంజూరు చేస్తారని తెలిపారు.అనంతరం మధిర మున్సిపల్ కార్యాలయంలో రెవెన్యూ, ఇరిగేషన్ ఆర్%అ%బీ మున్సిపల్ అధికారులతో పట్టణ అభివృద్ధి పనులు శానిటేషన్ వరద లోతట్టు ప్రాంతాల పరిరక్షణ పై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మధిర పెద్ద చెరువు బ్యాక్ వాటర్ ప్రభావం వలన లోతట్టు ప్రాంతాల వరద నియంత్రణకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని అన్నారు.మధిర మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను నాణ్యతతో వేగంగా పూర్తి చేయాలని తెలిపారు. మధిర పట్టణంలో చెత్తను పూర్తిగా డంపింగ్ యార్డ్ కు తరలించాలని రహదారుల వెంట చెత్త కనిపించడానికి వీల్లేదని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. మధిర పెద్ద చెరువు ట్యాంకుల ఏర్పాటు పటిష్ట కాల్వర్టర్ల నిర్మాణం స్టామ్ వాటర్ సైడ్ డ్రైన్ లు నిర్మాణానికి ప్రతిపాదనలు అందజేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. వరద నీరు వెళ్లిపోవడానికి మున్సిపల్ అధికారులు రూపొందించిన డ్రైనేజీ ప్రణాళికలను సమీక్షించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ డిఇ నాగబ్రహ్మం ఆర్%అ%బీ డిఇ శంకర్ మధిర మండల తహసీల్దార్ రాంబాబు మధిర మున్సిపల్ కమిషనర్ సంపత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అభిమాని కుటుంబానికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం చేసిన....మన్నెం రంజిత్ యాదవ్

నల్గొండ జిల్లా ప్రతినిధి/ ప్రజా గొంతుక న్యూస్: నవంబర్:01 నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం అనుముల మండలం పాలెం గ్రామం మన ఉద్యమ రోజుల్లో మనతో అడుగడుగునా నడిచిన కాట్నం సతీష్ గౌడ్ ఇక లేరన్న విషయం మనందరికీ ఎంతో దిగ్భ్రాంతి కలిగించింది. మన నాయకుడి పట్ల ఆయన చూపిన అంకితభావం, విశ్వాసం ఎప్పటికీ మర్చిపోలేము. తండ్రిని కోల్పోయిన ఆ కుటుంబానికి మానసికంగా, ఆర్థికంగా తోడుగా ఉండడం కర్తవ్యంగా భావిస్తూ అందుకే ఆయన కుటుంబానికి మన ప్రేమ, మమకారం, బాధ్యతల గుర్తుగా కాట్నం సతీష్ గౌడ్ కూతురు హిమశ్రీ పేరు మీద రూ.1,00,000/- డిపాజిట్ చేయడం జరిగింది. ఇది కేవలం సహాయం కాదు మన కార్యకర్తలపై, అభిమానులపై ఉన్న ఆప్యాయతకు ప్రతీక. మనతో కలసి నడిచిన ప్రతి ఒక్కరి కుటుంబం సురక్షితంగా ఉండాలనే మన్నెం రంజిత్ యాదవ్ నిశ్చయానికి ఇది సాక్ష్యం. కార్యకర్తల బంధం ఎప్పటికీ విడిపోదు సేవే లక్ష్యం ు మనం అందరం ఒక కుటుంబం ఈ కార్యక్రమంలో పాలెం గ్రామ మాజీ సర్పంచ్ లు బిల్లికంటి శ్రీనివాస్, జక్కల శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ పగిల్ల వెంకన్న, కత్తుల సోమయ్య, బిజెపి భూత్ అధ్యక్షుడు కాట్నం భాస్కర్, వీరోజు బ్రహ్మచారి, సత్యనారాయణ చారి, కాట్నం సైదులు, మాజీ వార్డు మెంబర్ కాట్నం యాదయ్య, మామిడి శంకర్, దారం సోమయ్య, కాట్నం లక్ష్మయ్య, జక్కల శ్రీను, జక్కల లింగయ్య, బిల్లికంటి రఘు, అనుముల కొండలు, జక్కల రమేష్, రమణయ్య, జానయ్య, శేఖర్,జిమ్ పండు, మన్నెం రంజిత్ యువసేన అధ్యక్షుడు కుంటిగొర్ల రాజశేఖర్, కడియం సైదులు, కాంసాని సతీష్, రాంబాబు, చల్లా మురళి, సోషల్ మీడియా తెల్కలపల్లి శ్రీను మరియు గ్రామ పెద్దలు, యువకులు పాల్గొనడం జరిగింది..



# బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు

జగిత్యాల జిల్లా నవంబర్ 1 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీసీ రిజర్వేషన్ల సాధనకై రాష్ట్ర బీసీ జేఏసీ ఆదేశాల మేరకు బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నీరటి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు పాల్గొని మాట్లాడుతూ బీసీ జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించేంతవరకు బీసీలో పోరాటం ఆగదని మేము ఎంతో మాకు అంత రిజర్వేషన్ కల్పించే వరకు పోరాటం ఉధృతం చేస్తామని అన్నారు.కేంద్ర ప్రభుత్వం ఈ రిజర్వేషన్ల ప్రక్రియను నైన్త్ షెడ్యూల్లో చేర్చి బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు.ప్రతిరోజు నిర్వహించే రిలే నిరాహార దీక్షలకు పార్టీలకతీతంగా బీసీ నాయకులు మద్దతు ప్రకటించి భాగస్వాములు కావాలని అన్నారు.ఈ రిలే నిరాహార దీక్షకు పెగడపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ మెరుగు శ్రీనివాస్ ప్రకటించారు.ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు నెల్లి మల్లేశం, ఉప్పు రవి, బండారి బీరయ్య, ముల్క రాజేశం, తౌటు గంగాధర్, చిందం తిరుపతి, గంగుల కొమురెల్లి, గర్వంద శేఖర్ గౌడ్, చెట్ల రాజు, తిరుమణి నరసింహారెడ్డి, కడారి తిరుపతి, గొల్లపల్లి రామచంద్రం, బొడ్డు రమేష్, పెద్ది బీరయ్య, గొల్లపల్లి నాగరాజు, ఆడెపు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.







# పంట నష్టపోయిన రైతులకు ఎకరాకి వరికి 30000 పత్తికి 40000 చెల్లించాలి

తడసి మొలికెత్తిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జాంగిర్ డిమాండ్చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల మండల వ్యాప్తంగా సొసైటీ, ఐకేపీ కేంద్రాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి వానకాలం వరి ధాన్యాన్ని రైతుల నుండి కొనుగోలు తక్షణం చేపట్టాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ జాంగిర్ రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేసినారు శనివారం రోజున కందాల రంగారెడ్డి స్మారక భవనం నందు చౌటుప్పల మండల కమిటీ సమావేశానికి జిల్లా కమిటీ సభ్యులు రాగిరి కిష్టయ్య గారి అధ్యక్షతన ఈ సమావేశానికి ఎండి జాంగిర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మండలంలో రైతులు గత 25 రోజులుగా తాము పండించిన ధాన్యాన్ని తీసుకు వచ్చి ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను నామమాత్రంగా ప్రారంభించి ప్రభుత్వము వివక్ష చూపుతోందని అన్నారు కానీ ప్రభుత్వం తక్షణమే మార్కెట్లో ఉన్న ధాన్యాన్ని పరిమితి లేకుండా కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మండల వ్యాప్తంగా కాల్వలు, చెరువులు, బావులు,బోర్ల కింద నాటు పెట్టి కోతలు కోసి కోసిన వరి ధాన్యాన్ని ఆయా ఐకేపీ,సొసైటీ కేంద్రాలలో వరి ధాన్యము రాశులు పోసినా ప్రభుత్వము ఎందుకు కొనుగోలు చేస్తలేరని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి ధాన్యం కొనుగోలు చేపట్టాలని డిమాండ్ చేసినారు. గత సంవత్సరం కూడా రైతుల ధాన్యం వెంట వెంటనే కొనుగోలు చేయకపోవడంతో ధాన్యాన్ని ఆయా కేంద్రాలలో నిల్వ చేసుకునేందుకు రైతులు అనేక ఇబ్బందులు ఎదురుకున్నారని అన్నారు. ఇప్పటికే మార్కెట్ లలో వానకు తడుస్తూ వడ్లు మొలకెత్తి, నల్లగా మారి నానా ఇంబ్బందులు పడుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. దాన్యం మార్కెట్ లో నిల్వ చేసుకునేందుకు ఒకొక్క రైతు సుమారుగా 10 నుంచి 15 వేల రూపాయలకుపైగా పట్టాలకు ఖర్చు అయ్యే పరిస్థితి ఉందని ప్రభుత్వమే వరి ధాన్యం నిల్వ కోసం పట్టాలు, వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తక్షణమే మండల వ్యాప్తంగా అన్ని కేంద్రాలలో వరి ధాన్యం కొనుగోలు చేపట్టకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని జాంగిర్ గారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అదేవిధంగా ఈ సమావేశానికి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి మండల కార్యదర్శి గంగాదేవి సైదులు మండల కార్యదర్శి వర్గ సభ్యులు చీరిక సంజీవరెడ్డి చింతల సుదర్శన్ బోయ యాదయ్య మండల కమిటీ సభ్యులు అంతటి అశోక్ పొట్ట శ్రీను జక్కిడి దేవేందర్ రెడ్డి బోదాస్ వెంకటేష్ కొండే శ్రీశైలం చెరుకు లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు ఇట్లు గంగాదేవి సైదులు సిపిఎం మండల కార్యదర్శి చౌటుప్పల.



RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం02నవంబర్2025

# కంచుగంట్ల వారి రిసెప్షన్ వేడుకలు పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.అశ్వాపురం మండలం ప్రజా గుంతకల్ న్యూస్ నవంబర్/1 స్థానిక తుళ్లూరి ఫంక్షన్ హాల్ నందు జరిగిన కంచుగంట్ల వీరభద్రం కృష్ణవేణి దంపతుల కుమారుడు క్రాంతికుమార్ డబ్ల్యూ ఈ డి ఎస్. తిరుమల లక్ష్మి సాయి ప్రసన్న ల వివాహానంతర రిసెప్షన్ వేడుకలో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్ బాబు మరియు ఎస్ కే టి. గ్రూప్ డైరెక్టర్ దోసపాటి పిత్చేశ్వరరావు. ఈసందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయల సత్యనారాయణ, నేలపట్ల కోటిరెడ్డి, కొర్లకుంట రాంబాబు, మారం రమేష్ బాబు ఇతర కాంగ్రెస్ నాయకులు గొల్లపల్లి నరేష్ కుమార్,వేముల విజయ్, గుడ్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరానికి చిన్న

## కొండూరు గ్రామ ప్రజలకు బస్సు సౌకర్యం



కాంగ్రెస్ పార్టీ గ్రామ ప్రధాన కార్యదర్శి తీగుళ్ల బాలరాజు

చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల్ మండలం చిన్న కొండూరు గ్రామ ప్రజలు కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నవంబర్ 2న ఉదయం 9 :00 గంటలకు చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం లో గల సాన్ జాన్ పాఠశాలలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నామని 50 సంవత్సరాలు పైబడిన వారు మందుల చిట్టి, మరియు ఆధార్ కార్డ్ ఫోన్ నెంబర్ తీసుకొని వచ్చి వైద్యులను సంప్రదించగలరని మరియు కంటి శుక్లాల ఆపరేషన్ అవసరమున్న వారిని హైదరాబాద్ తీసుకువెళ్లి ఆపరేషన్ చేయించి తీసుకొస్తారన్నారు మరియు గ్రామంలో ఈ శిబిరానికి వెళ్లడానికి బస్సుల సౌకర్యం కూడా కాంగ్రెస్ పార్టీ వారు ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు.

# జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం గడపగడపకు ప్రచారం



ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ నందిగామ నర్సింహా (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 01:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో నందిగామ నరసింహ మాట్లాడుతూ...జూబ్లీహిల్స్ బైఎలక్షన్ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ నందిగామ నర్సింహా ఎర్రగడ్డ డివిజన్ కోఆర్డినేటర్ గా గడపగడపకు ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమం ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరి ప్రీతం మరియు మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు చేపట్టారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు,రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.ప్రతి ఇంటికి, ప్రతి దుకాణానికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేస్తూ, ప్రజలను హస్తం గుర్తుపై ఓటు వేయమని,నవీన్ యాదవ్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.




# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి.

డాక్టర్ బి.ప్రకాష్, జిల్లా పశు వైద్య మరియు పశు సంవర్ధక శాఖ అధికారి..ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ అల్లీపూర్ గ్రామంలో జరిగిన ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని డాక్టర్ ప్రకాష్, జిల్లా పశు వైద్య మరియు పశు సంవర్ధక శాఖ అధికారి ఆకస్మిక తనిఖీ చేశారు. సీజనల్ వ్యాధుల పట్ల పాడి రైతులు మరియు గొర్రెల పెంపకందారులు అప్రమత్తంగా వుండాలని, తగు జాగ్రత్తలు తీసుకొని పాడి పశువులను కాపాడుకోవాలని తెలిపారు. దూడలలో పారుడు రోగం, రక్తపు విరేచనాలు కాల్స్ న్యూమోనియా గొర్రెలలో ప్రధానంగా కాలిపుండు రోగం, న్యుమోనియా వ్యాధులు వస్తాయని తెలిపారు. పాడి గేదెలకు సమీకృత దాణా అందించి మంచి పాల దిగుబడి పొందవచ్చని రైతులకు సూచించారు. మూడు నెలలు పైబడిన అన్ని పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని రైతులకు తెలియజేశారు. అల్లీపూర్ గ్రామంలో సుమారు 220 పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్టు అదేవిధంగా పశు వైద్య శస్త్ర చికిత్సలను డాక్టర్ నరేష్ రెడ్డి తెలిపారుఈ కార్యక్రమంలో లైవ్ స్టాక్ అసిస్టెంట్ ఎలిగేటి రవీందర్, నాగేందర్ రెడ్డి, శివ కుమార్, కార్యాలయ సహాయకులు షేక్ అహ్మద్, పోచయ్య , రైతులు రాజేష్ , ప్రవీణ్, కొప్పెల గంగారం, గణేష్ , చెల్మల భీమన్న తదితరులు పాల్గొన్నారు.



# ముందస్తువ్యాధినిర్ధారణతో ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ ముందస్తు షుగర్ వ్యాధి నిర్ధారణతో ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొత్తపెల్లి రంజిత్ అన్నారు.శనివారం రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని శివాజీ విగ్రహం వద్ద ఉచిత షుగర్ నిర్ధారణ శిబిరం నిర్వహించారు. శిబిరంలో 250 మందికి ఉచితంగా షుగర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించగా 57 మంది షుగర్ వ్యాధిని వైద్య సేవలు పొందాలని అవగాహన కల్పించారు. నవంబర్ మాసంలో ఉచిత డయాబెటిక్ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి బెక్కం తిరుపతి,డిసి బత్తిని భూమయ్య,మ్యాకల రమేష్,లయన్స్ క్లబ్ సభ్యులు మచ్చ శేఖర్,దాసరి గంగాధర్,కొయ్యేడి మహిపాల్,వాసం ప్రసాద్,కాటిపెల్లి రాంరెడ్డి,కటకం కళ్యాణ్,బొమ్మ కంటి నవీన్,పారిపెల్లి శ్రీనివాస్,సాంబారు శ్రీనివాస్, ల్యాబ్ టెక్నీషియన్లు మోసారపు సంతోష్,ప్రణయ్,గ్రామీణ వైద్యులు వాసం గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



# జల్‌పల్లిలో 74 పోలింగ్ స్టేషన్ల

## ఓటరు జాబితా మ్యాపింగ్ ప్రారంభం.

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 01:)జిల్లా కలెక్టర్ ( డి ఈ ఆర్ వో) ఆదేశాల మేరకు,ఆర్డీఓ కందుకూరు ( ఈ ఆర్ వో) సూచనలతో జల్‌పల్లి పురపాలక సంఘ కార్యాలయంలో శనివారం ఓటరు జాబితా మ్యాపింగ్ సమావేశం జరిగింది.ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ బి.వెంకట్రాం ( ఏ ఈ ఆర్ వో) అధ్యక్షత వహించారు.జల్‌పల్లి పురపాలక పరిధిలోని ఓటరు జాబితా పిఎస్ నంబర్లు 316 నుంచి 409 వరకు ౦ మొత్తం 74 పోలింగ్ స్టేషన్ల మ్యాపింగ్ ప్రక్రియ చేపట్టినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా వెంకట్రాం ఓటరు జాబితా మ్యాపింగ్ విధానం గురించి వివరంగా అవగాహన కల్పించారు.మ్యాపింగ్ ప్రక్రియను ఈ రోజు సాయంత్రం 5 గంటలలోపు పూర్తిచేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎలక్షన్ డిటి మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ తజొద్దీన్,మేనేజర్లు ఎస్.ఎం. అర్షద్ అహ్మద్, బి. వినయ్ కుమార్, సూపర్వైజర్లు,బిఎల్ ఓ లు మరియు వార్డ్ అధికారులు పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరు గోరక్షణ కోసం పాటుపడాలి

చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని పాటిమీది ఆంజనేయ స్వామి దేవాలయం ఆవరణంలో విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ కమిటీల ఆధ్వర్యంలో గోపాష్టమి కార్యక్రమం నిర్వహించారు. ఈ నేపథ్యంలో కార్యకర్తలు కలిసి గోవదను అరికట్టడానికి, గోవులను రక్షించడానికి ప్రతిన



భూని గోమాత పూజ చేశారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ జిల్లా సేవా ప్రముఖ్ జలెని మైపాల్ రెడ్డి మాట్లాడుతూ గోపాష్టమి సందర్భంగా విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ కార్యకర్తలు గోవులను పూజించి వాటి రక్షణకు ప్రతిన పూనుతారని తెలిపారు. 1966లో గోపాష్టమి రోజున ఢిల్లీలో జరిగిన ఒక సంఘటన స్మరించుకుంటుందని, ఆరోజున గోరక్షణ కోసం ప్రాణాలర్పించిన సాధువులు భక్తులకు నివాళులర్పిస్తారు. ప్రతి ఒక్కరు గోరక్షణ కోసం పాటుపడాలని ఆయన కోరారు.కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా సహ కార దర్శి గరిశె శేఖర్, బజరంగ్దళ్ జిల్లా కో కన్వీనర్ గోగు రవి,గోపనబోయిన నరేష్,వివేక్,నరేష్, బాలు, చింతల హేమంత్, అజయ్ సాయి సంతోష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం




చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో కాలనీ వాసులు అయినటువంటి పెదకంటి వెంకటేశం మృతి చెందగా వారి కుటుంబ సభ్యులకు అండగా హనుమాన్ యూత్ సభ్యులు 30000/- ఆర్థిక సాయం అందించారు.ఇ కార్యక్రమంలో పాల్గొన్న యూత్ సభ్యులు చప్పిడి హరీష్ రెడ్డి ,పొన్నాల శివ,చప్పిడి శ్రీనాథ్ రెడ్డి,పబ్బు వినోద్ కుమార్,గుంకల మహేష్ యాదవ్, శంభు ప్రశాంత్,వజ్రాల ప్రవీణ్,ఎండి యూసఫ్,ఈ మురళి,కే శ్రీకాంత్,ఓ రాజు,పి కొండల్ రెడ్డి,కే శివ,టి సూర్య,బి గోపి,ఎన్ అఖిల్,ఎస్ సత్యనారాయణ,ఎస్ రాజు,సోనూ నాయక్,ఎస్ శివ రెడ్డి,తడక అమర్, పిల్లలమరి చంద్రమౌళి,మధు,మ శ్రీశైలం,శ్రీకాంత్, యోగి,రాజు,నరేష్ యాదవ్, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేయాలని ధర్నా



(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 01:)తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వాలని,అలాగే షెడ్యూల్ 9 అమలు చేయాలని డిమాండ్ చేస్తూ 24 గంటల ధర్నా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యదర్శి ధనుంజయనాయుడు,రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లాటి యాదయ్య,మేడ్చల్ జిల్లా కార్యదర్శి దశరథ,ప్రమీల,కృష్ణ,జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా...



ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు పెనుబల్లి మండలం లంకపల్లి క్రాస్ రోడ్డు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. అగు ఉన్న లారీని తప్పించ బోయే క్రమంలో ద్విచక్ర వాహనం మరో లారీని ఢీ కొట్టడం తో బైకు పై ప్రయాణిస్తున్న దంపతులలో భార్య అక్కడికక్కడే మృతి చెందింది. భర్తకు తీవ్ర గాయాలు అవటంతో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వివరాల్లోకెళ్తే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రావికంపాడు గ్రామానికి చెందిన గుర్రం సంపూర్ణగా గుర్తించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు....



# త్రాగునీరు కలుషితం అవుతుంది జర పట్టించుకోండి

మంచిర్యాల జిల్లా భీమారం మండల ప్రజా గొంతుక ప్రతినిధి చంద్రశేఖర్ నాంపల్లి :భీమారం మండల కేంద్రంలోని %దీు%63 రోడ్ కు అనుకొని ఆవడం క్రాస్ రోడ్ దగ్గర రహదారి మధ్యలో గత కొన్ని రోజులుగా వాటర్ పైప్ లైన్ లీక్ అయి నీరు మొత్తం రోడ్ మీదకు రావడం జరుగుతుంది. వాహనదారులకు బాటసారులకు ఇబ్బంది కలగడమే కాకుండా త్రాగు నీరు కలిశితం జరుగుతుంది కావున ఈ సమస్యను అతి త్వరగా పరిష్కరించ గలరని %వీణూ% ఆఫీస్ లో వినతి పత్రం ఇవ్వడం జరిగింది %వీణూ% గారితో %=బీు ణజు% విద్యాసాగర్ గారితో ఫోన్లో మాట్లాడి సమస్యను తొందరగా పరిష్కరించగలరని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో చెన్నూర్ నియోజకవర్గ %దీ=నా% పార్టీ యూత్ అధ్యక్షులు వేముల శ్రీకాంత్ గౌడ్ మండల నాయకులు అత్కూరి రాము యువ నాయకులు సుంకరి గోపాల్ కుమ్మరి బబ్లు రేపనేని లక్ష్మణ్ పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## ధర్మవరం బీసీ బాలుర వసతి గృహంలో ఫుడ్ పాయిజన్ ఘటన

–జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ కుమార్ జిల్లా ప్రభుత్వ ఆసుప త్రినిసం దర్శించారుజోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి నవంబర్ 1 (ప్రజా గొంతుక )జోగులాంబ గద్వాల జిల్లాలోని ఇటిక్యాల మండలం ధర్మవరం బీసీ బాలుర వసతి గృహంలో ఫుడ్ పాయిజన్ ఘటన నేప థ్యంలో, జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శిం చారుకలెక్టర్ చర్య: కలెక్టర్ బి.యం సంతోష్ వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని, అస్వస్థతకు గురై చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామ ర్శించారు.ఆరోగ్య పరిస్థితిపై ఆరా: విద్యార్థులకు అందుతున్న వైద్య చికిత్సల గురించి వైద్యులను అడిగి తెలుసు కున్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మెరుగైన వైద్యం అందించా లని కలెక్టర్ ఆదేశించారు.విచారణ ఆదేశం: ఫుడ్ పాయిజన్‌కు గల కార ణాలపై తక్షణమే విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు సమాచారం.



## పేదల సొంతింటి కలను నెరవేర్చుతాం: కిచ్చెన్న

ఎన్టీఆర్ నగర్ వాసులకు హామీ ఇచ్చిన లక్ష్మారెడ్డి (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 01:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో ఇళ్లు లేని నిరుపేదలందరికీ పక్కా ఇళ్లు ఇస్తామని కాంగ్రెస్ నేత, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇందిరమ్మ ఇళ్లు కట్టించి ఇస్తున్నామని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతీ పేదవాడికి ఇళ్లు, సన్నబియ్యం, ఉచిత విద్యుత్, బస్సు ప్రయాణం కల్పిస్తూ... అండగా నిలుస్తున్నామని కేఎల్ఆర్ తెలిపారు.ప్రజాపాలనలో అందరికీ ఇడ్లు, రేషన్ కార్డులు, విద్య, ఆరోగ్యం ఉచితంగా అందించాలనే సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వం పని చేస్తుందన్నారు కిచ్చెన్న.త్వరలోనే ఎన్టీఆర్ నగర్ వాసులకు డబుల్ బెడ్ రూమ్స్ మంజూరు చేసి మంత్రి శ్రీధర్ బాబు తో కలిసి గృహప్రవేశం చేయిస్తానని లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## అస్వస్థతకు గురై జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించిన

–గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి.– జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి నవంబర్ 1 (ప్రజా గొంతుక): గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా ఆస్పత్రిలో నందు ఎర్రవల్లి మండలం ధర్మవరం బిసి ప్రభుత్వ బాలుర పాఠశాల విద్యార్థులు అస్వస్థతకు గురైనట్టు విద్యార్థులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమో హన్ రెడ్డి పరామర్శించి వారికి ధైర్యాన్ని కల్పించి జరిగింది. జిల్లా ఆసుపత్రి సూపర్డెంట్ తో మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి విషయాలను తెలుసు కోవడం జరిగింది.ఎమ్మెల్యే మాట్లా డుతూ..చాలా బాధాకరమైన సంఘటన నిన్న రాత్రి ఎర్రవల్లి మండలం ధర్మవరం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు 50 మందికి పైగా అస్వస్థతకు గురి కావడం జరిగినది రాత్రి రాత్రి వైద్యులు వెంటనే స్పందించి ఆ విద్యార్థులకు ఎలాంటి ప్రాణహాని జరగకుండా మెరుగైన వైద్య చికిత్స అందించడం జరిగింది. ఇందులో కొంతమంది విద్యార్థులు గద్వాల నియో జకవర్గానికి సంబంధించిన విద్యార్థులు కూడా ఉండడం జరిగింది వారి తల్లిదం డ్రులు ఎవరు కూడా అదేరపడకండి విద్యార్థులు క్షేమంగా ఉన్నారు ఇలాంటి ఇబ్బంది లేదు వైద్యులు సరైన సమ యంలో విద్యార్థులకు మెరుగైన వైద్య చికిత్సను అందజేయడం జరిగింది ఈ రోజు విద్యార్థులను డిశ్చార్జ్ చేయడం జరుగుతుందని తెలిపారు.

## ఘనంగా తాళ్లూరి వారిపెండ్లి వేడుక



ప్రజా గుంతక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు బోనకల్ మండల కేంద్రం స్థానిక ఎస్సీ కాలనీకి చెందిన తాళ్లూరి శ్రీనివాస్ రావు – మార్తమ్మ దంపతుల ప్రథమ కుమారుడు రవీంద్రబాబు (రవి) కి బోనకల్ మండల కేంద్రానికి సమీపంలో గల చిరునోముల క్రాస్ రోడ్ కు చెందిన కొలికపోగు గాంధీ (లేటు )బుజ్జి దంపతుల ఏకైక కుమార్తె రమ్యతో బోనకల్ ఎస్సార్ ఫంక్షన్ హాల్ నందు ఘనంగా వివాహ మహోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ వేడుకను తిలకించేందుకు రవి రమ్యా ల స్నేహితులు బంధుమిత్రులు రవి ఉద్యోగ సహచరులు వివిధ పార్టీల నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థులుస్నేహితుడు కుటుంబానికి ఆర్థిక సహాయం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఅశ్వాపురం: మండలం ప్రజా గొంతుక న్యూస్ నవంబర్/1స్నేహితులు కేవలం సుఖాల్లోనే కాదు కష్టాల్లోనూ తోడుంటామని నిరూపించారు. మిత్రుడు కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి అండగా నిలిచారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం లో శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందిన పాసికంటి రామచంద్రరావు కుటుంబానికి ఆయన స్నేహితులు శనివారం ఆర్థిక సాయం అందజేశారు. మండల కేంద్రంలోని జడ్పీ హై స్కూల్ లో 1989–90 సంవత్సరంలో తనతో పాటు 10వ తరగతి చవుకున్న మిత్రులు రామచంద్ర రావు కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. తమ మిత్రుడిని కోల్పోయిన కుటుంబనికి తాము భరోసా కల్పిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో చిన్నటి మిత్రులు పాల్గొన్నారు

## జిల్లాఆసుపత్రిలోచికత్సపొందుతున్న విద్యార్థులను పరామర్శించిన



–డి.కె.స్నిగ్ధ రెడ్డి గారు.– జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి నవంబర్ 1 (ప్రజా గొంతుక ):నిన్న ఎర్రవల్లి మండలం ధర్మావరం గ్రామం లో ప్రభుత్వ బాలుర పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు అస్వస్థతకు గురైయ్యారు.. ఈ రోజు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి లో విద్యార్థులను పరామర్శించిన జిల్లా యువ నాయకురాలు డి.కె. స్నిగ్ధ జిల్లా ఆసుపత్రి సూపర్డెంట్ తో విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుని విద్యార్థులకు మెరు గైన వైద్యం అందించాలని సూచిం చారు.. నిర్లక్ష్యం వహించిన బాధ్యు లపై విచారణ జరిపి చర్యలు తీసు కునే విధంగా అధికారులతో మాట్లా డతానని అన్నారు.ఈ కార్యక్రమం లోజిల్లాఅధ్యక్షులురామాంజనేయులు, జిల్లా బిజెవైమ్ అధ్యక్షులు మీర్జా పురం వెంకటేశ్వర రెడ్డి, మండల అధ్యక్షులు శ్రీనివాసులు, బిజెపి సీనియర్ నాయకులు మోహన్, గాంజ సాయి, సతీష్, రాజు తదితరులు ఉన్నారు.



## ఆరోగ్యం పట్ల ప్రజలు శ్రద్ధ వహించాలి:కార్పొరేటర్ ఉప్పలపాటి

శేరిలింగంపల్లి ప్రతినిధి, నవంబర్ 01 (ప్రజాగొంతుక) : ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు. శనివారం డివిజన్ పరిధిలోని మయూరి నగర్ కాలనీలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో గ్రేస్ క్యాన్సర్ పౌండేషన్, మాక్సిమస్ %ఽ% లైన్స్ క్లబ్ వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరాన్ని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ శిబిరంలో క్యాన్సర్ కు సంబందించిన నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ వంటి వివిధ రకాల క్యాన్సర్ల కోసం స్క్రీనింగ్ పరీక్షలు చేశారు పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ.. మారిన జీవనశైలిలో పర్యావరణంలో వస్తున్న అనేక మార్పులవల్ల ప్రజలు అనేక వ్యాధులకు గురవుతున్నారని అన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం కావున, కొన్ని జాగ్రత్తలు తీసుకున్న యెడల మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ నిత్యం వ్యాయామం,యోగ, ధ్యానము, నడక, కనీసం 40 నిమిషాలు చేయాలి అని, సాధ్యమైనంత వరకు తాజా ఆకుకూరలు, సీజనల్ ఫ్రూట్స్, పాలు, పాల ఉత్పత్తులు, చేపలు, గుడ్లు, తృణధాన్యాలు, డ్రై ఫ్రూట్స్ వంటి పౌష్టికాహారం తీసుకొని, ఆరోగ్యం కాపాడుకోవాల ని తెలిపారు. సాధ్యమైనంత మేరకు ఆల్కహాల్, పొగాకు, పొగాకు ఉత్పత్తులు, ఇతర మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని తెలిపారు. అనారోగ్యంగా ఉంటే, అశ్రద్ధ చేయకుండా, వెంటనే వైద్యులను సంప్రదించి, వారి సూచనలు, సలహాలు పాటించి, ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని సూచించారు. మనం తీసుకొనే ఆహారం సమయ పాలన పాటించాలని కార్పొరేటర్ శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య శిబిర నిర్వాహకులు లక్ష్మీ కుమారి, స్రవంతి, మయూరి నగర్ అసోసియేషన్ సభ్యులు కే వెంకటరామరాజు, కిషోర్, హరికృష్ణ, ప్రవీణ్ రెడ్డి, సోమేశ్వర్ రెడ్డి, నాగరాజు, రమణారెడ్డి, కృష్ణ కుమార్, భాష తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు అక్షరాభ్యాసం





జగిత్యాల జిల్లా నవంబర్ 1 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం తిరుమలపురం గ్రామ పరిధిలోని అంగన్వాడి కేంద్రంలో హరిత టీచర్ చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు.అనంతరం అంగన్వాడీ కేంద్రాలలో పోషక విలువల తో కూడిన పౌష్టికాహారం అందించడం జరుగుతుందిఅంగన్వాడీ కేంద్రాలలో ఆహ్లాదకరంగా ఆటపాటలతో చక్కని విద్యను అందించే అంగన్వాడీ కేంద్రాలలో 2.5 నుండి 5 సం " లోపు పిల్లలకు చేర్పించాలని కోరారు. చిన్నారులకు విద్యతో పాటు పౌష్టికాహారం అందిస్తాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విక్రమ్ అంగన్వాడీ ఆయాలు ,తల్లులు, బాలికలు,గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా మణుగూరు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ప్రజా గొంతుక న్యూస్ నవంబర్/1 సింగరేణి ప్రాంత నిరుద్యోగ యువతకు వివిధ ప్రైవేట్ కంపెనీలలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం ఏరియా సింగరేణి సంస్థ ఆధ్వర్యం లో నవంబర్ 9న మెగా ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు ఏరియా జిఎం దుర్గం రామచందర్ శుక్రవారం మీడియా సమావేశంలో తెలిపారు. ఈ మెగా జాబ్ మేళాలో హైదరాబాద్ ప్రాంతానికి చెందిన సుమారు 100 ప్రైవేటు సంస్థల లో వివిధ విభాగాల్లో 3 వేల ఖాళీలు భర్తీ కోసం ఎంపిక జరుగుతుందన్నారు . నిరుద్యోగ యువత హైదరాబాద్ లాంటి నగరాలకు వెళ్లి ఉద్యోగాల కోసం ప్రయత్నాలు చేయడం వ్యయ ప్రయాసలతో కూడుకుని ఉంటోందని, ఈ నేపథ్యంలో పలు కంపెనీల ప్రతినిధులతో మాట్లాడి స్థానికంగా ఉద్యోగ మేళాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. దీనిని నిరుద్యోగ యువత సద్విని యోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. సింగరేణి సంస్థ లో ఉద్యోగ నియామకాల తో పాటు, నిరుద్యోగ యువత అందరికీ ఏదో ఒక ఉపాధి లేదా ఉద్యోగం కల్పించడం కోసం ఈ తరహా కార్యక్రమాలను సింగరేణి సంస్థ స్వచ్ఛందంగా చేపడు తుందని , ఈ అవకాశాలను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. యువతలో నైపుణ్యాలు పెంచడమే కాకుండా వారికి ఉద్యోగ అవకా శాలను కల్పించేందుకు వీలుగా జాబ్ మేళాలను కూడా ఏర్పాటు చేయిస్తున్నట్లు వివరించారు.

## కదిలిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సైన్యం





ప్రజా గొంతుక న్యూస్, చిన్నంబావి, నవంబర్ 01:చిన్నంబాయి మండలంలోని కొప్పునూరు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా ఆది జాంబవుడి వారసుడు, మాదిగ జాతి ముద్దుబిడ్డ, ఉద్యమాల సూర్యుడు, ఏబిసిడి వర్గీకరణ సాధించిన ధీరుడు, సామాజిక ఉద్యమాల దార్శనికుడు, అవిశ్రాంత పోరాట యోధుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, నేటితరం అభినవ అంబేద్కర్ డు, ఆరోగ్యశ్రీ పథకాన్ని సాధించిన సామాజిక నేత, పట్టు వదలని విక్రమార్కుడు, పద్మ విభూషణ్ అవార్డు గ్రహీత మాన్యశ్రీ మంద కృష్ణ మాదిగ గారి పిలుపు మేరకు వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం కొప్పునూరు గ్రామం నుండి గ్రామ దండోరా అధ్యక్షుడు తగరం బోరింగ్ గోపాలకృష్ణ అధ్యక్షతన సుప్రీం కోర్టు న్యాయమూర్తి సీజెఐ బిఆర్ గవాయిపై జరిగిన బూటు దాడిని ఖండిస్తూ నిరసన తెలుపడానికి కదిలినా మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ దండోరా సైన్యం దండోరా సీనియర్ నాయకులు తగరం ఆటో కురుమయ్య, తగరం మైబుసి, తగరం వకీల్ బాలకిష్టయ్య, గ్రామ దండోరా మాజీ అధ్యక్షులు తగరం నాగరాజు, తగరం హిట్లర్ నరసింహ, వడ్డేమాన్ శాలయ్య, తగరం ఉగ్ర నరసింహ, వడ్డేమాన్ వెంకటేష్, వడ్డేమాన్ విష్ణు వర్మ కత్తి జానీ, వడ్డేమాన్ సురేష్, తగరం నాని, తగరం మనోజ్, చలో హైదరాబాద్ పిలుపు మేరకు బయలుదేరి నిరసనలో పాల్గొనే తమ వంతు సంఘీభావం తెలపడానికి బయలుదేరి ఇందిర పార్క్ నుండి బారీ ర్యాలీలో పాల్గొనడం జరిగింది.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం02నవంబర్2025

## రాష్ట్ర స్థాయి పుట్బాల్ పోటీలకు ఎంపికైన మల్కాపురం విద్యార్థులు




చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల్ మండలంలోని దండు మల్కాపూర్ గ్రామానికి చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 3.11.2025 నుండి 5. 11.2025 వరకు వికారాబాద్ జిల్లాలలో జరిగే రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన అండర్ 14 విభాగంలో ఎస్ హారిక,ఎం తన్మయ్ శ్రీ,ఏ యశ్వంత్ మరియు అండర్ 17 విభాగంలో శ్రీజ,బి శ్రీ దేవి , మేఘన ఈ నెలలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొననున్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. మంజుల, పి.డి భావన మరియు ఉపాధ్యాయులు అభినందించారు.

## ఇందిరమ్మ ఇల్లుమంజూరుచేయాలని ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు ఆదేశాలు



కాజీపేట మండలం నవంబర్ 1 (ప్రజా గొంతుక):మొంథా తుఫాన్ ప్రభావంతో కాజీపేట మండలంలోని మడికొండ శివాలయం వీధిలో చింతగట్టు సుజాత భర్త కుమారస్వామి గౌడ్ పెంకుటిల్లు భారీ వర్షాల కారణంగా పూర్తిగా కూలిపోయింది. ఈ ఘటనపై వెంటనే స్పందించిన 46వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ వస్కుల శంకర్, డివిజన్ అధ్యక్షుడు వస్కుల నాగరాజు సంబంధిత అధికారులకు సమాచారం అందజేశారు.ఈ విషయాన్ని విశ్రాంత ఐపీఎస్ అధికారి వర్ధన్నపేట శాసనసభ్యులు కే.ఆర్. నాగరాజు కి తెలియజేయగా,బాధితురాలికి వెంటనే సహాయం అందించడమే కాకుండా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.....

## శ్రీ స్వయంభు శ్రీకృష్ణ స్వామి కి వెండి ప్లేట్ 51 తులాలు వితరణ




-వనపర్తి జిల్లా పుల్ మామిడి గ్రామానికి చెందిన బాలరాజు రజిత జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి నవంబర్ 1 (ప్రజా గొంతుక ): జోగులాంబ గద్వాల జిల్లామల్దకల్ మండలం సద్దలోనిపల్లి గ్రామంలో శ్రీ స్వయంభు శ్రీకృష్ణ స్వామి వారికి వెండి 51 కులాలు 64 వేల రూపా యలతో వనపర్తి జిల్లా పులిమా మిడి గ్రామానికి చెందిన బాలరాజు రజిత కుటుంబీకులు స్వామి వారికి ఇచ్చిన మొక్కు చెల్లిం చుకున్నారు.ఈ కార్యక్రమంలో అర్చకులు కృష్ణయ్య,పాండురంగ స్వామి ,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు యు. గోపాల్, బంగ్రోత్ రామకృష్ణ, తూముకుంట శంకరన్న,మల్లక్క గారి మురళీకృష్ణ, ఉన్నారు.



## ఘనంగా మెదక్ ఎమ్మెల్యే రోహిత్‌రావ్‌జన్మదిన వేడుక

ప్రజాగొంతుక (పాపన్నపేట,నవంబర్ 01) మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు జన్మదిన వేడుక మండల కేంద్రమైన పాపన్నపేటలో శనివారం ఘనంగా జరిగింది. ముందుగా ఏడుపాయల ఆలయ సమీప ప్రాంగణంలో,అనంతరం పాపన్నపేట ప్రధాన చౌరస్తా వద్ద కేకు కోసి ఈ వేడుకను కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కిసాన్ సెల్ జిల్లా నాయకులు ప్రభాకర్ రెడ్డి,పార్టీ మండల అధ్యక్షుడు గోవింద్ నాయక్,నాయకులు ఆకుల శ్రీనివాస్,నరేందర్ గౌడ్,మల్లప్ప, పాపన్నపేట మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి గౌస్,భరత్ గౌడ్, క్యాస గల్ల ప్రవీణ్ గౌడ్, ప్రసాద్ గౌడ్, పాపన్నపేట మాజీ ఉప సర్పంచ్ ఎండి కలీం, పాపన్నపేట యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కుమ్మరి విట్టల్,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాల నష్టాల్లో రైతులను ప్రభుత్వం ఆదుకోడంలో విఫలం




ప్రజా గొంతుక / మల్యాల నవంబర్01 రైతు ప్రభుత్వం కాదు రాక్షస ప్రభుత్వం మద్యం మీద ఉన్న మక్కువ ధాన్యం మీద లేదు. బిజెపి మల్యాల మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం తెలంగాణ రాష్ట్రంలో వరి కోతలు ప్రారంభమై నెలరోజులు గడిచిన ఇంతవరకు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని తూకం వేయకపోవడం దారుణం అని ప్రస్తుతం తెలంగాణలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం కాదని అది రాక్షస ప్రభుత్వం అని అకాల వర్షాల వల్ల రైతులు నష్టపోతే ఆదుకోవాలనే సోయి కూడా లేదని మంత్రులు అందుకే జూబ్లీ హిల్స్ ఉపఎన్నికల్లో బిజీగా ఉన్నారని బిజెపి మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో మద్యం షాపులకు రెండు నెలల ముందే నోటిఫికేషన్ జారీ చేసి ఆశావాహుల నుండి ఆదాయం పొందడం కోసం గడువు పొడిగించిన ప్రభుత్వం రైతులు పండించిన పంట నెల రోజుల ముందే కోతకు వస్తుందని ఊహించి కొనుగోలు కేంద్రాలు ఎందుకు ప్రారంభించలేదని ప్రశ్నించారు. ఒకవేళ రైతుల పట్ల తెలంగాణ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉన్నట్లయితే వెంటనే ధాన్యాన్ని తూకం వేయించి తడిసిన రంగు మారిన మొలకెత్తిన ధాన్యాన్ని తరుగు తాలు ఏలాంటి ఆంక్షలు లేకుండా కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని మల్యాల ఆర్ఐ తిరుపతిగారికి వినతిపత్రం ద్వారా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు సంఘని రవి. కొల్లూరు గంగాధర్ .ముదిగంటి రాజు. బోట్ల ప్రసాద్. కటకం లత. అవుదుర్తి రమ. బూరుగుపల్లి అనిల్. కోన శ్రీనివాస్. గడ్డం నాగరాజ్. పొనుగంటి గౌతం. పొన్నం సాయికుమార్. సామ మైపాల్. కిల్లిటి రమేష్. వృత్తకిషన్. గుండేటి గంగారం. రాఘవేంద్ర. నక్కా ఆనందం. పరమేష్. సంకీర్త్. తిరుపతి. సంఘ శంకర్. కందుల వినోద్. చందు. భరత్. కుసుమ సాయి. వకలభరణం మౌర్య. బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు

## నలంద ఇన్స్టిట్యూషన్స్ లో ఘనంగా ఫ్రెషర్స్ డే నిర్వహణ




ఘనంగా నిర్వహించిన కళాశాల కరస్పాండెంట్ డోలి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరైన చిలువేరు సమ్మయ్య గౌడ్ ప్రజాగొంతుక /కేసముద్రం/ నవంబర్/1మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని నలంద డిగ్రీ, పారామెడికల్ కాలేజ్ విద్యార్థుల ఫ్రెషర్స్ డే శనివారం ఆర్థి గార్డెన్ లో కళాశాల కరస్పాండెంట్ డోలి సత్యనారాయణ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సత్యనారాయణ ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా చిలువేరు సమ్మయ్య గౌడ్ హాజరైనారు.ఈ సందర్భంగా డోలి సత్యనారాయణరావు మాట్లాడుతూ... డిగ్రీ ప్రథమ విద్యార్థులకు వెల్ కమ్ తెలియజేస్తూ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.విద్యార్థులకు విద్యపై ఏ విధంగా ఇష్టాన్ని ఏర్పరచుకొని అత్యున్నత స్థానాన్ని అధిరోహించడానికి విద్యాపరంగా ఏ విధంగా చదవాలో తెలుపుతూ ప్రతి ఒక్క విద్యార్థి విద్యతోనే తన జీవితంలో ఉన్నత స్థానాన్ని చేరడానికి కృషి చేయాలని అన్నారు. అదేవిధంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ... విద్యార్థులకు ఫ్రెషర్స్ డే శు భాకాంక్షలు తెలుపుతూ విద్యార్థులందరూ వారు అనుకున్న స్థానాన్ని చేరాలంటే చదువుతోపాటు సంస్కారాన్ని అలవర్చుకొని ముందడుగు వేయాలని అన్నారు అదేవిధంగా వారి తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి మెదులుకోవాలని ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని దాన్ని సాధించే విధంగా ముందుకు సాగాలని జీవితంలో ప్రతి విద్యార్థి తన కుటుంబంతో పాటు సమాజ శ్రేయస్సుకు పాటుపడే విధంగా అత్యున్నత స్థానాలను చేరడానికి తన ఉన్నతమైన విద్యా దోహదపడుతుందని అన్నారు చదువు ప్రతి విద్యార్థికి సంపాదనే కాకుండా నిరుపేదల కు అండగా నిలబడే విధంగా మీ చదువులు ఉపయోగపడాలని అన్నారు. మీరు చదువుతున్నటువంటి నలంద డిగ్రీ పారామెడికల్ కాలేజీలకి ఇంకా అత్యున్నతమైన గుర్తింపును తెచ్చే విధంగా మంచి ర్యాంకులు సాధించి మీ తల్లిదండ్రులకు,మీ కరస్పాండెంట్ కి,మీ ఉపాధ్యాయులకు, మంచి పేరు తేవాలని అన్నారు.అనంతరం కళాశాల యజమాన్యం వచ్చిన అతిథులను శాలువాలతో సత్కరించి వారి అమూల్యమైన మాటలను విద్యార్థులకు అందజేసినందుకు ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు కార్యక్రమంలో కళాశాలడైరెక్టర్ శ్రీమతి డోలి సాధన సత్యనారాయణ,%% కృష్ణ ప్రసాద్, గర్ల్స్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సాధానందం, బుర్ర గోవర్ధన్,తెలంగాణ ఉద్యమకారులు చాగంటి కిషన్, రచయిత, ఉపాధ్యాయులు మల్లేశం,కళాశాల యజమాన్యం ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## స్పెషల్ లోక్ అదాలత్ వినియోగించుకోండి : జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం జిల్లా ప్రజలు కోర్టు కేసుల నుంచి ఉపశమనం పొందేందుకు నవంబర్ 15న నిర్వహించనున్న స్పెషల్ లోక్ అదాలత్ ను వినియోగించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత పిలుపునిచ్చారు. రంగంపల్లి జిల్లా కోర్టులో స్పెషల్ లోక్ అదాలత్ నిర్వహణపై జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత, జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి కే. స్వప్న రాణితో కలిసి పత్రికా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కుంచాల సునీత మాట్లాడుతూ, లీగల్ సర్వీస్ అథారిటీ తరఫున ప్రతి మూడు నెలలకు ఒకసారి జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తామని తెలిపారు. రాజీ చేసుకోవాలనుకునే క్రిమినల్, సివిల్ కేసులకు లోక్ అదాలత్ ఒక వేదికగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఇంటి గోడవలు, భూమి తగాదాలు, యాక్సిడెంట్ కేసులు, భార్యాభర్తల వివాదాలు, చెక్ బౌన్స్ వంటి వివిధ కేసులను లోక్ అదాలత్ లో రాజీ చేసుకోవచ్చని తెలిపారు.ప్రమాద కేసులు లోక్ అదాలత్ లో పరిష్కరించుకుంటే ఒకేసారి పరిహారం అందిస్తామని చెప్పారు. మూడు సంవత్సరాల లోపు శిక్షకు గురయ్యే క్రిమినల్ కేసులు కూడా లోక్ అదాలత్ లో రాజీ చేసుకునే వీలుందని తెలిపారు. లోక్ అదాలత్ లో పరిష్కారమైన కేసులపై మళ్లీ ఉన్నత న్యాయస్థానాలకు అప్పీల్ చేసుకునే అవకాశం ఉండదని వివరించారు.నవంబర్ 15న నంది మేడారం, సుల్తానాబాద్, పెద్దపల్లి, మంథని, రామగుండం కోర్టుల్లో స్పెషల్ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని చిన్నచిన్న కేసులు రాజీ చేసుకోవాలని సూచించారు. అలాగే కోర్టు సమయాల్లోనూ న్యాయ సేవాధికారి సంస్థ వద్దకు వచ్చి రాజీ చేసుకునేందుకు ఆసక్తి తెలపవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్

జగిత్యాల జిల్లా నవంబర్ 1 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలోని రాజారాం పల్లి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం రోజు ఏఎంసీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రాములు గౌడ్ మాట్లాడుతూ...మొంథా తుపాన్ కారణంగా నష్టపోయిన రైతులు ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం తడిసిన ధాన్యన్ని కూడా కొనుగోలు చేస్తుందని రైతులకు భరోసా కల్పించారు. అలాగే తూకం వేసిన ధాన్యన్ని వెంట వెంటనే మిల్లులకు తరలించాలని సిబ్బందికి సూచించారు..ఈ కార్యక్రమం లో ఏఎంసీ వైస్ చైర్మన్ సత్తిరెడ్డి మండల ఉపాధ్యక్షులు మల్లారెడ్డి డైరెక్టర్లు తాజా మాజీ ఎంపిటిసి కడారి సుప్రియ తిరుపతి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు,స్థానిక కాంగ్రెస్ నాయకులు సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు




## రైతులకు నష్టపరిహారం అందించాలి

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): మర్రిగూడ: ఇటీవల ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా పత్తి,వరి పంటలను నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తక్షణమే నష్ట పరిహారం అందించాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బుర్ర శేఖర్ అన్నారు. శనివారం స్థానికంగా ఆయన మాట్లాడారు.సిసిఐ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన నేటికీ కొనుగోలు జరగటం లేదని తడిసిన పంటలకు తేమశాతం పరిగణలోకి తీసుకోకుండా కొనుగోలు చేపట్టాలని డిమాండ్ చేశారు.పత్తి పంటకు ఎకరానికి 50 వేలు, వరికి 35 వేల పెట్టుబడి వస్తుందని, దానికి తోడు అకాల వర్షాల కారణంగా దిగుబడి శాతం తగ్గడంతో రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం ఆలోచన చేసి పంటలను నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరారు. అదేవిధంగా మండలంలోని పలు గ్రామాల మీదుగా వెళ్లే బస్సు రాకపోకలు ఆగిపోయి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆగిపోయిన బస్సు సౌకర్యాలను పునః ప్రారంభించాలని డిమాండ్ చేశారు.



## కోటి ఆశలతో ఎదురుచూస్తున్న రెండు గ్రామాల ప్రజలు

రెండు గ్రామాల రహదారి వైపు కాంగ్రెస్ పార్టీ నాయకుల చూపు ప్రజా గొంతుక న్యూస్ జమ్మికుంట ప్రతినిధి రాజు జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామం నుండి సైదాబాద్ గ్రామం కు వెళ్లే రహదారి మీదుగా ఇరు గ్రామాలరైతుల వ్యవసాయ భూములు శివారు 1500 ఎకరాల భూములు ఈ రహదారినిఆనుకొని ఉండగా రహదారి మాత్రం లోతైన గుంతలతో దారి సరిగా వర్షాకాలం పంట పొలాలలోకి పోయేందుకు ఇబ్బందులకు గురికావాల్సి వస్తున్నది కావున సైదాబాద్ గ్రామంలో ప్రైమరీ స్కూల్ వరకే పాఠశాల ఉండగా పై తరగతులు చదువుకునే అందుకు కోరపల్లి గ్రామం కు రావడానికి విద్యార్థులు ఇబ్బంది పడుతుండగా రెండు గ్రామాల ప్రజల ఇబ్బందులు హరిగోశలు చూడలేని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ విషయాన్ని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రణవ్ బాబు గారి దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే సానుకూలంగా స్పందించి ఎట్టి పరిస్థితుల్లోనైనా రెండు గ్రామాల రోడ్డును విస్తీర్ణం చేసి రోడ్డు మంజూరు చేపిస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వీరమనేని పరశురామారావు,గ్రామ అధ్యక్షుడు కాంతాల శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్,గిరవేన శ్రీనివాస్ యాదవ్, పింగిలి రాకేష్, దొగ్గల భాస్కర్, పోల్సాని ప్రభాకర్ రావు, పర్లపల్లి నాగరాజు, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు



## ఆడ దూడలకు జన్మనిచ్చే సరికొత్త టెక్నాలజీ “సెక్స్ సోర్టెడ్ సెమిన్”-

పశు వైద్యాధికారి ఉమా కుమారి.... ప్రజా గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మండలంలో ఈరోజు రొంపిమళ్ళ, మల్లారం గ్రామాలలో పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ వైద్య శిబిరాలు వైద్యాధికారి ఉమా కుమారి ఆధ్వర్యంలో టీకాలు చేసినారు.ఈ సందర్భంగా “సాలుకొ దూడ - సంవత్సరమంతా పాలు” పాడి విజయవంతంగా నడవాలంటే పుట్టిన దూడ ఆడదైతే రైతుకు “మహానందం” ప్రతిసారి ఆడ దూడను పుట్టించే పరిజ్ఞానమే “సెక్సడ్ సోర్టెడ్ సెమిన్” శాస్త్రీయ పద్ధతిలో అధిక పాల దిగుబడితో పాటు పరిశోధనలో ఈ టెక్నాలజీతో కృత్రిమ గర్భోత్పత్తి ద్వారా 90% ఆడ దూడలకు జన్మనిస్తాయి ఈ పద్ధతిలో ఎక్స మరియు వై క్రోమోజములను వేరుచేసి టెక్నాలజీ పరంగా ప్రభుత్వం వారు అధిక సబ్సిడీ ద్వారా సెమను పంపిణీ చేస్తున్నది రైతులకు ఇంటిదగ్గర గోపాల మిత్రులు మరియు పశు వైద్యశాలలో అందుబాటులోకి వచ్చినవి ఈ పద్ధతిలో జన్మించిన దూడలు పాడిపశువుగా ఎదిగి 10 నుండి12 లీటర్ల పాలు ఇస్తాయి జాతి అభివృద్ధి చెంది రైతులకు లాభదాయకమని రైతు సోదరులు సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు



## మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుని పరామర్శించిన జాలపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ చొప్పరి వరలక్ష్మి సాగర్.

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) సెప్టెంబర్:01:: మద్దూరు(దూల్మిట్ట)న్యూస్:: మాజీ మంత్రివర్యులు సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు యొక్క తండ్రి సత్యనారాయణ మంగళవారం మృతి చెందడం జరిగింది. ఈ సందర్భంగా జాలపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ చొప్పరి వరలక్ష్మి సాగర్, బి.ఆర్.ఎస్ పార్టీ మండల మరియు గ్రామ నాయకులతో కలిసి శనివారం హైదరాబాదులో కోకాపేట క్రీమ్స్ విల్లాస్ లోని సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తన్నీరు హరీష్ రావుని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి వెంట బి.ఆర్.ఎస్ పార్టీ దూల్మిట్ట మండల నాయకుడు తాటికొండ కృష్ణమూర్తి, నాగులపల్లి రాములు, సత్యనారాయణ, గంగుల సత్తయ్య, చొప్పరి మైసమ్మ, మెతుకు భాస్కర్ రెడ్డి లు ఉన్నారు.

## తుఫాను ప్రభావానికి దెబ్బతిన్న మునగ తోటలు వివిధ పంటలు




నష్టపోయిన రైతులకు పంట బీమా అందించాలి ప్రజా గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు ఎర్రుపాలెంతుఫాను ప్రభావంతో వీచిన వీధులు గాలుల కు మునగ తోట లునూ వివిధ పంటలను పడిపోయి రైతులు పూర్తిగా నష్టపోయారని రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మద్దాల ప్రభాకరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎరుపాలెం మండల పరిధిలోని రామాపురం తదితర గ్రామాల్లోని మునగ తోటలను పత్తి, మిరప వరి వివిధ క్షేత్రస్థాయిలో సిపిఎం పార్టీ బృందం పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల లో రైతులకు ఉచితంగా పంట బీమా కల్పిస్తానని హామీ ఇచ్చారని రైతులకు ఇచ్చిన హామీ కలగానే మిగిలిపోయిందని నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. రైతు ప్రభుత్వం అని చెప్పే కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల చిన్నచూపు చూస్తుందని ఈ తుఫాను ప్రభావంతో నష్టపోయిన ప్రతి పంటలకు నష్టపరిహారంప్రతి ఎకరంకి 40 వేలు అందించి రైతులు ఆదుకోవాలని డిమాండ్ చేశారు. క్షేత్రస్థాయిలో మండల వ్యవసాయ శాఖ అధికారులు, ఉద్యానవన శాఖ అధికారులు వర్షాల ప్రభావానికి పత్తి వరి మొక్కజొన్న మునగా తదితర పడిపోయిన పంటలను సర్వే చేసి ప్రభుత్వానికి నివేదిక పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నాగులవంచ వెంకటరామయ్య, లగడపాటి వెంకట్రావు కొండపాటి శివయ్య నరేంద్ర రైతులు పెండ్లి నారాయణరావు నరసింహారావు కటకం వెంకటరెడ్డి,వెంకట్రావు, వేణు తదితర రైతులు పాల్గొన్నారు.




## శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ లో ఘనంగా ఎల్లో కలర్ డే సెలబ్రేషన్స్

ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్లో ఎల్లో కలర్ డేని ఘనంగా నిర్వహించారు విద్యార్థులు ఉపాధ్యాయులు పసుపు రంగు దుస్తుల్లో పాల్గొని పసుపు రంగు విశిష్టతను తెలియజేశారు. ఎల్లో కలర్ ఆశయం సానుకూలత ఆనందం స్ఫూర్తి ధైర్యం మరియు ఉజ్వల భవిష్యత్తుకు సంకేతం. విద్యార్థులు పసుపు రంగుకు సంబంధించిన పాటలు నృత్యాలు నిర్వహించి రంగు ప్రాముఖ్యతను ప్రతిపాదించారు.ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల్లో సానుకూల భావాలు, సృజనాత్మకత పెంపొందించడంలో పసుపు రంగు పాత్రను వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ బి అంజన్ బాబు డైరెక్టర్ చందు ఇన్చార్జి ప్రిన్సిపాల్ డి. శ్రీనివాసరావు ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ఎల్లో కలర్ డే విద్యార్థులలో ధైర్యం ఉత్సాహం నింపుతూ సమాజంలో సానుకూల మార్పులకు ప్రేరణనిస్తుందని ఈ కార్యక్రమం ప్రకటించింది.ఈ పవిత్ర రంగు పాఠశాల వాతావరణాన్ని ప్రకాశవంతం చేసినదిగా విద్యార్థులలో ఆశయ స్ఫూర్తి నింపినదిగా నిర్వహణను అభినందించారు.

## ఐకేపీ ఆధ్వర్యంలో, వరి కొనుగోల కేంద్రంప్రారంభించిన,డాక్టర్ఎమ్మెల్యే:





సత్తుపల్లి నవంబర్ 1,ప్రజా గొంతుక న్యూస్ :రాంబాబు సత్తుపల్లి నియోజకవర్గంవేంసూరు మండలం. భీమవరం గ్రామం లో,వేంసూరు మండలం, భీమవరం గ్రామం లో తెలంగాణ రాష్ట్ర%శీ% ప్రభుత్వం ఐకేపీ, ఆధ్వర్యంలో, వరి కొనుగోలు కేంద్రం ను ప్రారంభించిన.. సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్.రైతులకు ఇటువంటి ఇబ్బందులు తలెత్త కుండా ముందు గానే అధికారులు తగిన జాగ్రత్త లు తీసుకోవాలి అని సూచించారు. సన్న రకం కు రైతులకు ప్రభుత్వ బోనస్ 500/- రూపాయలు అందిస్తుంది అని తెలిపారు.సన్న రకం క్వింటాకు 2,389/- రూపాయలు,దొడ్డు రకం క్వింటాకు 2,369/- రూపాయలు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అందిస్తుంది అని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్య మంత్రి శ్రీ బట్టి కి, రాష్ట్ర మంత్రివర్యులు , శ్రీ తుమ్మల కి, శ్రీ పొంగులేటి కి,ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసినరు. ఈ కార్యక్రమం లో యం ఆర్ ఓ, ఎంపీడీఓ, ఏ ఓ, ఎస్ ఐ, ఏ పి యం. ఏ ఈ ఓ,ప్రభుత్వ అధికారులు, వేంసూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్ర శేఖర్ రెడ్డి మరియు భీమవరం కాంగ్రెస్ నాయకులు, చంటి.కార్యకర్తలు, వేంసూరు మండలం కాంగ్రెస్ నాయకులు, ప్రజలు, రైతులు పాల్గొన్నారు.



## బీసీ హాస్టల్ విద్యార్థులను పరామర్శించిన

-గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు.గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నందు నిన్న ఎర్రవల్లిమండలం ధర్మవరంగ్రామంలో బీసీ ప్రభుత్వ బాలురు హాస్టల్లో కలుషిత ఆహారం తీసుకొని విద్యార్థులు అస్వస్థతకు గురై,ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసు కొని,విద్యార్థులను పరామర్శించారు. ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ తో మాట్లాడి,విద్యార్థుల ఆరోగ్య యోగ క్షేమాలను అడిగి తెలుసుకొని విద్యార్థు లకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.విద్యార్థులకు ఫుట్ పాయిజన్ పై పూర్తి స్థాయి విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గంజిపేట రాజు,శేఖర్ నాయుడు,శ్రీరాములు,అంజి,గంగాధర్,రామ్మోహన్ యాదవ్,చిన్న యాద వ్,రా జు,వీరేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు        చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

ఆదివారం 02 నవంబర్ 2025

## విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ.



(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):మండలంలోని అజ్జలాపురం ప్రభుత్వ పాఠశాలలో శనివారం రొక్కం భాస్కర్ రెడ్డి సహకారంతో విక్టరీ యూత్ ఆధ్వర్యంలో విద్యార్థులకు టై, బెల్ట్, షూస్, ఐడి కార్డు, క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ%ౌ% ప్రైవేట్ పాఠశాల వద్దు ప్రభుత్వ పాఠశాల ముద్దు అని పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి ఉపాధ్యాయుల బృందం చేస్తున్న కృషిని ఆయన అభినందించారు.విద్యాభివృద్ధిలో తన సహకారం ఎల్లవేళలా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పుల్లయ్య,ముద్దం శ్రీధర్, మేగవత్ చందు నాయక్, వెంకటేష్, కృష్ణ, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ సవరణ తోనే బీసీ రిజర్వేషన్లు




తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల నరేందర్ గౌడ్ ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:బీసీలకు రిజర్వేషన్లు జనాభా దామాషా ప్రకారం కల్పించాలంటే లోక్ సభ, రాజ్యసభ ల్లో బీసీ రిజర్వేషన్ల బిల్లును పార్లమెంటులో పటిష్టంగా పాస్ చేసి రాష్ట్రపతి తో ఆమోదింపజేయాలని, పార్లమెంట్ ద్వారా చేసిన చట్టాన్ని కోర్టులు ఏమిచెయ్యలేవని, అగ్రకుల పేదలకు ఇచ్చిన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు 9వ షెడ్యూల్లో ఏమి పెట్టలేదు అని స్పష్టం చేశారు,రాజ్యాంగ సవరణ మాత్రమే బీసీ రిజర్వేషన్లకు శ్రీరామ రక్ష అని తెలంగాణ బిసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల నరేందర్ గౌడ్ అన్నారు. శనివారం తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం లోని తొమ్మిది షెడ్యూల్డ్ లో పెట్టిన కోర్ట్ లు సమీక్ష చేస్తామని అనేక సందర్భాలలో వెల్లడించాయి,అంటే బీసీల రిజర్వేషన్లకు తొమ్మిదో షెడ్యూల్ కూడా రక్షణ ఇవ్వలేదు అనే విషయాన్ని తెలియజేస్తున్నది, కావున బీసీలకు రాజ్యాంగ సవరనే శరణ్యం అనే విషయం స్పష్టం అవుతుంది, పార్లమెంట్ లో బీసీ రిజర్వేషన్ల బిల్లుకు అన్ని పార్టీలు స్వచ్ఛందంగా మద్దతు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీలకు మద్దతు ఇవ్వని పార్టీలను వచ్చే సార్వత్రిక ఎన్నికలలో బీసీలు తగిన బుద్ది చెపుతారని హెచ్చరించారు,రాహుల్ గాంధీ బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని దేశవ్యాప్తంగా అనేక సభల్లో మాట్లాడం హర్షణీయం అని తెలిపారు. బీసీల రిజర్వేషన్ల బిల్లు ను పార్లమెంట్ లో బీజేపీ పెట్టడానికి సుముఖంగా లేదు, కావున బీజేపీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పై బీసీలకు నమ్మకం లేదు కాబట్టి కాంగ్రెస్ పార్టీ చొరవ తీసుకొని ప్రయివేటు బిల్లును పార్లమెంటులో చర్చకు పెట్టాలని డిమాండ్ చేశారు,రాహుల్ గాంధీ పార్లమెంట్ లో ప్రతి పక్ష నేతగా బీసీల రిజర్వేషన్ల సాధన కోసం ప్రైవేటు బిల్లును పార్లమెంటులో ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు.బీసీ రిజర్వేషన్ల బిల్లును పార్లమెంటులో ప్రవేశ పెట్టడానికి రాహుల్ గాంధీ దగ్గరికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర నుంచి అఖిలపక్షంను ఢిల్లీకి తీసుకు వెళ్ళాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ బిసీ సంక్షేమ సంఘం ఎర్ర శ్రీహరి గౌడ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, దుగ్గని శ్యామల ముదిరాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గిరగాని భిక్షపతి గౌడ్ రాష్ట్ర కార్యదర్శి, కాడబోయిన మల్లేష్ యాదవ్, బీసీమహిళ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పులియగారి సరితా అంబాదాస్ ముదిరాజ్, తెలంగాణ బీసీ మహిళ సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండపల్లి రజిత పటేల్, గౌని రాజేష్ కుమార్, తుమ్మేటి శ్రీనివాస్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మొ,, వారు పాల్గొన్నారు.

## మొహమ్మద్ అజారుద్దీన్ కు

### శుభాకాంక్షలు తెలిపిన ఆకుల ఇంద్రసేనా రెడ్డి




చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) ఇండియా క్రికెట్ కెప్టెన్ గా అనేక విజయాలు సాధించిన తెలంగాణ బిడ్డ మొహమ్మద్ అజారుద్దీన్ తెలంగాణ ప్రభుత్వం లో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా అజారుద్దీన్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ( చౌటుప్పల్ మరియు నారాయణపురం)ఆకుల ఇంద్రసేనా రెడ్డి



## శిశు విక్రయాలు, బాల్యవివాహాలపై కలెక్టర్ హెచ్చరిక.....

జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశం..నల్గొండ జిల్లా ప్రతినిధి/ ప్రజా గొంతుక న్యూస్: నవంబర్:01శిశు విక్రయాలు, బాల్యవివాహాలు, లైంగిక దాడులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచన..శిశు విక్రయం సిగ్గుచేటు.సమాజం తలదించుకునే స్థితి.ప్రతి శాఖ క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశం.పాఠశాలలు, హాస్టళ్లు, అంగన్వాడీలలో చర్చలు జరపాలని సూచన.దేవరకొండ, పెద్దవూర, చందంపేట మండలాలు ప్రత్యేక పర్యవేక్షణ.వాల్ పోస్టర్లు, కరపత్రాలు, చిన్న వీడియోల ద్వారా ప్రచార ప్రణాళిక.వచ్చే వారం సీడీపీ ఓలు, సూపర్వైజర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహణ..సంక్షేమ, విద్య, వైద్య శాఖాధికారులతో సమీక్ష సమావేశం.పిల్లలపై దాడులు లేదా విక్రయాలపై పాల్పడితే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరిక చేశారు



## అచ్చంపేట బాలికల పాఠశాల ఉపాధ్యాయురాలు

## వజ్రమ్మ పదవీ విరమణ ఘనంగా

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- అచ్చంపేట బాలికల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు వజ్రమ్మ పదవీ విరమణ మహోత్సవ సభ స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయురాలు సరళ అధ్యక్షత వహించారు.సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాధికారి జీవన్ కుమార్ మాట్లాడుతూ, 37 సంవత్సరాలపాటు అంకితభావం, క్రమశిక్షణ, ప్రేమాభిమానాలతో సేవలందించడంతో వజ్రమ్మ అనేక మందికి ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. బోధనా రంగంలో మచ్చలేని సేవలందించి, విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చడంలో కీలక పాత్ర పోషించారని, పలుమార్లు ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డులు అందుకున్నారని అన్నారు. వజ్రమ్మ బోధనా సేవలు చిరస్మరణీయమని అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు,రాజస్వ శాఖ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు. పద్మశాలి సంఘం నాయకులు కోట కిషోర్, పులిజాల రమేష్, దాసు శ్రీనివాసులు, చిలువేరు ధనరాజ్, వనం గీత, గుర్రం హైమావతి తదితరులు వజ్రమ్మ బుచ్చయ్య దంపతులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



## సీనియర్ పాత్రికేయుడు రమేష్ త్వరగా కోలుకోవాలని కోరుకున్న కాంగ్రెస్ నాయకులు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని సీనియర్ పాత్రికేయుడు జిలుకర రమేష్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజనవెన సదయ్య శనివారం రమేష్ నివాసంలో పరామర్శించారు. ఇటీవల రమేష్ కాలికి తీవ్ర గాయమై, ప్రైవేట్ ఆస్పత్రిలో సర్జరీ చేయించుకున్న విషయం తెలుసుకున్న వారు ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ %–% "పాత్రికేయులు సమాజానికి అద్దం పట్టే వర్గం. ప్రభుత్వ పథకాలు, ప్రజా సమస్యలు, వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకురావడంలో పాత్రికేయులు కీలక భూమిక వహిస్తున్నారు. సమాజంలో అవగాహన పెంపొందించడంలో, ప్రజాస్వామ్యాన్ని బలపరచడంలో వారి పాత్ర అపారమైనది" అని అన్నారు. వారితో పాటు కాంగ్రెస్ నాయకులు, సీనియర్ పాత్రికేయులు బాల శివప్రసాద్, మేకల మల్లేష్ యాదవ్ కూడా పాల్గొన్నారు. కాగా, ఇటీవల మీర్జంపేట మాజీ సర్పంచ్ పుప్పాల నాగార్జున రావు కూడా రమేష్‌ను పరామర్శించారు.

## వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన, ఎమ్మెల్యే మట్ట రాఘమాయి.





సత్తుపల్లి నవంబర్ 1 ప్రజా గొంతుకు న్యూస్: రాంబాబు.సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా. రాగమయి దయానంద్. వ్యవసాయ శాఖ ఏ డి. తో కలిసి సత్తుపల్లి నియోజకవర్గ ఏ ఓ. ఏ ఈ ఓ. లతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మట్ట రాగమై మాట్లాడుతూ, మొందా తుఫాన్ ప్రభావం వలన సత్తుపల్లి నియోజకవర్గం తీవ్రంగా నష్ట పోయిన పంట పొలాల వివరాలు నేరుగా వెళ్లి స్వయంగా పరిశీలించాలి అని సత్తుపల్లి నియోజకవర్గం లోని సత్తుపల్లి మండలం, వేంసూరు మండలం, పెనుబల్లి మండలం, కల్లూరు మండలం. తల్లాడ మండలం వ్యవసాయ శాఖ, ఏ ఓ. లకు, ఏ ఈ ఓ లకు పలు సూచనలు తెలియజేసారుసత్తుపల్లి నియోజకవర్గం లో అన్ని " వరి కొనుగోలు కేంద్రాలు " వద్ద రైతులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా ముందుగానే సంబంధిత ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలి అని, గత సీజన్ లో జరిగిన కొన్ని సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలి అని వ్యవసాయ శాఖ ఏ డి. అధికారులకుతెలియజేసారు. ఇంకా పలు విషయాలు పై రైతుల పక్షాన సమావేశం లో చర్చించటం జరిగింది. పూర్తి వివరాలు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరావు కీ నివేదిక అందించటం జరుగుతుంది అని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## రాపల్లి పంచాయతీ కార్యదర్శినీ సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్



ప్రజా గొంతుక న్యూస్ బోనకల్// ప్రతినిధి అంతోటి రవి ప్రసాద్ బోనకల్ మండల పరిధిలో గల రావినూతల పంచాయితీ కార్యదర్శిగా విధులు నిర్వహించినప్పుడు వచ్చిన నిధులు దుర్వినియోగం చేసిన పంచాయతీ కార్యదర్శి వెంకటరమణ.ప్రస్తుతం ఈమె డిప్యూటేషన్ పై రాపల్లి పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహిస్తున్నారు గతంలో రావినూతల పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న సమయంలో పిఎఫ్ఎంఎస్ నిధులు దుర్వినియోగం చేసినట్లు నిర్ధారణ కావడంతో ఆమెను జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేశారు.

## ఘనంగా తాళ్లూరి వారి పెండ్లివేడుక



ప్రజా గుంతక న్యూస్ // బోనకల్ ప్రతినిధి అంతోటి రవి ప్రసాద్బోనకల్ మండల కేంద్రం స్థానిక ఎస్సీ కాలనీకి చెందిన తాళ్లూరి శ్రీనివాస్ రావు – మార్తమ్మ దంపతుల ప్రథమ కుమారుడు రవీంద్రబాబు (రవి) కి బోనకల్ మండల కేంద్రానికి సమీపంలో గల చిరునోముల క్రాస్ రోడ్ కు చెందిన కొలికపోగు గాంధీ (లేటు )బుజ్జి దంపతుల ఏకైక కుమార్తె రమ్యతో బోనకల్ ఎస్సార్ ఫంక్షన్ హాల్ నందు ఘనంగా వివాహ మహోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ వేడుకను తిలకించేందుకు రవి రమ్యా ల స్నేహితులు బంధుమిత్రులు రవి ఉద్యోగ సహచరులు వివిధ పార్టీల నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ లో నవీన్ యాదవ్ గెలుపు ఖాయం.



కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ..జూబ్లీహిల్స్ లో నవీన్ యాదవ్ గెలుపు ఖాయమైందని గద్వాల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ, మాజీ జెడ్పి చైర్ పర్సన్ సరితమ్మ అన్నారు.శనివారం రోజు నాగర్‌కర్నూల్ పార్లమెంటు సభ్యుడు మల్లు రవి, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ తో కలిసి జూబ్లీహిల్స్ లోని పలు బూత్ లలో నిర్వహించిన రోడ్డు షో,ఇంటింటి ప్రచారం నిర్వహించారు..ఈ ప్రచారంలో ప్రతీ గల్లీ, ప్రతీ గడప తిరుగుతూ చేయి గుర్తుకు ఓటు వేయాలని కోరారు.ఎక్కడ చూసిన నవీన్ యాదవ్ పేరు పలుకుతున్నారని.జూబ్లీహిల్స్ లో నవీన్ యాదవ్ గెలుపు ఎప్పుడో ఖాయమైందని తెలిపారు...ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు..

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న: హత్నూర

# మండల బి ఆర్ ఎస్ నాయకులు..

ప్రజాగొంతుక//నర్సాపూర్//నవంబర్1//హత్నూర మండలానికి చెందిన బి ఆర్ ఎస్ నాయకులు గత రెండు రోజులుగా ఎన్నికల ప్రచారం లో పాల్గొన్నారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బాగంగా బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీతకు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఎర్ర గడ్డ లోని శాస్త్రి నగర్ లో ఇంటింటికి తిరిగి బి ఆర్ ఎస్ అభ్యర్థి మాగంటి సునీతను కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాగంటి సునీతను కారు గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే జుబ్లిహిల్స్ నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని అందుకే కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న జూబ్లీహిల్స్ లో ఎలాంటి అభివృద్ధి జరగలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో పండుగ రవి కుమార్, ఆశయ్య,నరేందర్,రాములు, మెరాజ్,రవీందర్ గౌడ్,ఇబ్రాహీం వీరేందర్, ఎల్లయ్య,కృష్ణ,నాగేష్ తదితరులు పాల్గొన్నారు

# ప్రీ ప్రైమరీ విద్యను నాణ్యతతో అందించండి :కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ప్రభుత్వం నూతనంగా చేపట్టిన ప్రీ ప్రైమరీ స్కూల్స్‌ను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రీ ప్రైమరీ టీచర్లకు నిర్వహించిన ఓరియంటేషన్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.






ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లాలో 60 ప్రీ ప్రైమరీ స్కూల్స్ ఉన్నాయని, వాటిలో విధులు నిర్వహించేందుకు వచ్చిన దరఖాస్తులను మెరిట్ ఆధారంగా పారదర్శకంగా ఎంపిక చేశామని తెలిపారు. ఎంపికైన టీచర్లు చిత్తశుద్ధితో, ప్రేమాభిమానాలతో పిల్లలకు బోధించాలని సూచించారు. ప్రీ ప్రైమరీ పాఠశాలల్లో అంగన్వాడీ కేంద్రాల కంటే మెరుగైన విద్య అందించేందుకు కృషి చేయాలని అన్నారు.ప్రతి పాఠశాలలో విద్యార్థులకు ఏకరూప దుస్తులు, ఆట వస్తువులు, పాఠ్య పరికరాలు నెలలోగా ఏర్పాటు చేయబడతాయని తెలిపారు. పిల్లలను ఆకర్షించేలా పాఠశాల గోడలకు అందమైన పెయింటింగ్స్ వేయనున్నట్లు చెప్పారు. ఫర్నిచర్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, డిసెంబర్ నాటికి అన్ని ప్రీ ప్రైమరీ స్కూళ్లలో పూర్తి సదుపాయాలు కల్పించనున్నామని పేర్కొన్నారు.3 నుంచి 6 సంవత్సరాల పిల్లల బ్రెయిన్ డెవలప్‌మెంట్ అత్యంత కీలకమని, చిన్నతనంలోనే వారికి మంచి విలువలు, ఆప్యాయతలతో బోధించాల్సిన బాధ్యత టీచర్లదని కలెక్టర్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ ఏడాది 1000 ప్రీ ప్రైమరీ స్కూళ్లు ప్రారంభించామని, ఫలితాల ఆధారంగా వాటిని మరింత విస్తరించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి డి.మాధవి, అకాడమిక్ మానిటరింగ్ అధికారి పిఎం.షేక్, ఇతర అధికారులు పాల్గొన్నారు.




# కేటీ దొడ్డి మండల నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన

-పి శ్రీనివాసులు జోగులాంబ గద్వాల జిల్లా కేటీ దొడ్డి మండల నూతన ఎస్సైగా శనివారం పి శ్రీనివాసులు బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా నూతన ఎస్సై మాట్లాడుతూ.. మండలంలోని ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదులకు సమన్వయం అందిస్తానని తెలిపారు. సమస్యలు పరిష్కరిస్తూ.. మండలంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా కృషి చేస్తానని, అదేవిధంగా మండలంలోని ప్రజలందరూ పోలీసు వారికి సహకరించాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే వారిపై చట్టరీత్యా కఠినంగా వివరించడం జరుగుతుందని వారు తెలియజేశారు

# అకాల వర్షంతో నష్టపోయిన

## రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి సిపిఎం

ప్రజా గొంతుక నవంబర్ 1 డివిజన్ ప్రతినిధి దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండసిపిఎం మండల కార్యదర్శి నల్లా వెంకటయ్య దేవరకొండ మండలం లో అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని వారికి నష్టపరిహారం అందించాలన్నారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వరి రైతుల పంటలు వతడిసి ముద్దయి రైతుల కష్టార్జిత పంట నష్టపోతున్నదని సిపిఎం దేవరకొండ మండల కార్యదర్శి నల్ల వెంకటయ్య ప్రభుత్వం డిమాండ్ చేశారు . దేవరకొండ మండలం బీమనపల్లి గ్రామంలో పంట పరిశీలనకు







వెళ్లిన సిపిఎం మండల కమిటీ బృందం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూరైతులు తమ రక్తం చెమటతో పండించిన వరి ధాన్యం తడిసి ముద్దయిందని తెలిపారు. సరైన వసతులు, భూమి సదుపాయాలు లేక"తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం తిరస్కరించడం అన్యాయం.రైతుల పక్షాన ప్రభుత్వం నిలబడి వెంటనే ఆ ధాన్యాన్ని కొనుగోలు చేయాలి.మెచ్యూర్ పేరుతో వారాల తరబడి రైతులను కేంద్రాల్లో వేధించడం సరికాదు," అని అన్నారు.తేమ శాతాన్ని పెంచి తడిసిన ధాన్యాన్ని సడలింపుతో కొనుగోలు చేయాలని,రైతులకు కనీసం పట్టాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రైతులు తమ జీవితాధారం అయిన పంటను రక్షించుకోలేని పరిస్థితి నెలకొంది.ప్రభుత్వం తక్షణమే ముందుకు వచ్చి నష్టపోయిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి.లేనిపక్షంలో రైతులు నిరసనలకు దిగే పరిస్థితి వస్తుంది," అని అన్నారు తక్షణమే అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకునే అండగా నిలబడాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు బిజిలి లింగయ్య, ఎండి రహీం పాదనబోయిన జ్యోతి, నల్లా శ్రీను,మైనం మైనం నరసింహ,బుడిగ వెంకటేష్, శివలిగాం,మాసారం అంజయ్య, ఉలువాయి ఆంజనేయులు, వెంకులు,పేర్ల ఆంజనేయులు, దుబ్బబోర్రయ్య,తదితరులు పాల్గొన్నారు

# రైతన్న బతుకు ఆగం చేసిన మొంథా తుఫాన్::

వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి. "బిజేపి మండల నాయకుడు మేక సుదర్మ" (ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) సెప్టెంబర్:01:: మద్దూరు న్యూస్:: మొంథా తుఫాన్ కారణంగా రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలతో గ్రామాలలో పంటలు నీట మునిగి అనేకమంది రైతులు నష్టపోయారని, వారిని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని బారతీయ జనతా పార్టీ మద్దూరు మండల నాయకుడు మేక సుదర్మ కోరారు. వరి,పత్తి,మొక్కజొన్న పంటలకు పెట్టుబడులు పెట్టి పంట చేతికి వచ్చే సమయంలో ఇలాంటి వర్షాలు పడడం బాధాకరమని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం సెంటర్లను ఓపెన్ చేసి



చేతులు దులుపుకుందని సుధర్మ వాపోయారు. రైతులకు కావలసిన కనీస సదుపాయాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. గతంలో వరి ధాన్యం కొనుగోలు సమయంలో వర్షాలు పడి ధ్యానం మొత్తం తడిసి రైతులు తీవ్రంగ నష్టపోయారని, దాన్ని దృష్టిలో ఉంచుకొని ఈసారి కొనుగోలు సెంటర్లకు వరి ధాన్యం తెచ్చిన రైతులకు సరిపడా టార్పాలిన్ లు ఇవ్వవలసి వుండేదని, కానీ ఆ రకంగా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించకపోవడం దురదృష్టకరమని అన్నారు. గౌరవ ముఖ్యమంత్రికి జూబ్లీహిల్స్ ఎన్నికలపైన ఉన్న శ్రద్ధ రైతుల పట్ల లేకపోవడం బాధాకరమని అన్నారు. రెండు రోజులుగా కురిసిన వర్షాలతో గ్రామాలలో రైతులు నష్టపోయి తీవ్ర ఆందోళన చెందుతుంటే, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహారిస్తున్నదని, రైతు ప్రభుత్వం, ప్రజా ప్రభుత్వం, ప్రజా పాలన అంటే ఇదేనా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి వెంటనే పంట నష్టం పై వ్యవసాయ అధికారులతో సర్వే చేపించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరారు. లేనట్లయితే రైతాంగానికి అండగా భారతీయ జనతా పార్టీ ఉద్యమిస్తుందని మేక సుదర్మ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# స్వయంభు శ్రీకృష్ణ స్వామిని దర్శించుకున్న బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి


-జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధినవంబర్ 1 ( ప్రజా గొంతుక ) జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం సద్దలోనిపల్లి గ్రామంలో నేడు శ్రీ స్వయంభు శ్రీకృష్ణ స్వామి నిదర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి. పళ్ళు ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అర్చకులు కృష్ణయ్య, పాండురంగ స్వామి, బిజెపి నాయకులు గౌండ్ల నరసింహులు,గిరిని జయన్న ,రామచంద్ర రెడ్డి గారికి శాల్వా తో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు.



## సరస్వతి విద్యాలయానికి స్తలం విరాళం చేసిన:బీజేపీ

# రాష్ట్ర నాయకుడు రఘు వీరా రెడ్డి..

ప్రజాగొంతుక//హత్నూర//నవంబర్1//హత్నూర మండలం దేవులపల్లి గ్రామానికి చెందిన బీజేపీ రాష్ట్ర నాయకులు శని వారం శ్రీ సరస్వతి (విద్యా పీఠం ట్రస్టుకి రెండు ఎకరాల ఏడు గుంటల భూమిని విరాళంగా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరస్వతి



విద్యాలయానికి స్తలం విరాళం గా ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.విద్యాలయం ఏర్పాటు చేయడం వల్ల ఎంతో మంది విద్యార్థులు చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదుగుతారన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సరస్వతి విద్యా పీఠం రాష్ట్ర సంఘటన కార్యదర్శి పథక మురి శ్రీనివాసులు,రాష్ట్ర కార్యదర్శి వెంకట లక్ష్మీ,ఆర్ ఎస్ ఎస్ జిల్లా కార్య వాహక కొప్పుల రవి,బీజేపీ జిల్లా నాయకులు బిట్ల మహేష్,కుమ్మరి రాజేష్,వరుణ్, శ్రీ కాంత్,శ్రీశైలం,శ్రీను తదితరులు పాల్గొన్నారు

# మల్యాల లో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం

ప్రజా గొంతుక / మల్యాల నవంబర్01 మల్యాల మండలంలోని అంగడి బజార్లో బిజెపి ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి బొమ్మ దానం చేసిన బిజెపి నాయకులుజూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్



రెడ్డి చేసిన 'ఆపరేషన్ సింధూర్' పై అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ ఈరోజు సాయంత్రం స్థానిక అంగడి బజార్లో ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి వెంకటస్వామి యాదవ్, గుండేటి గంగారం, బొమ్మన పరమేష్, పొనుగంటి గౌతం, నక్కా ఆనందం తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధి పనులపై కలెక్టర్ సమీక్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను జిల్లా అధికారులు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ డి. వేణుతో కలిసి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వినియోగించని బ్యాంకు ఖాతాలలోని నిధులను గుర్తించి తిరిగి వినియోగంలోకి తెచ్చే చర్యలు తీసుకోవాలని సూచించారు. పెద్దపల్లి జిల్లాకు చెందిన సుమారు ?4.5 కోట్లు ఆర్‌బిఐ వెనక్కి తీసుకుందని, వాటిని తిరిగి తెచ్చే ప్రక్రియ ప్రారంభించాలని తెలిపారు. అలాగే, డిసెంబర్ నాటికి జిల్లాలోని









ప్రభుత్వ విద్యాసంస్థలలో మౌలిక వసతుల పనులు పూర్తిచేయాలని సూచించారు. ఇప్పటికే ?30 కోట్ల నిధులు మంజూరు చేసి పాఠశాలల అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. ప్రతి అధికారి రెండు ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించి, అవసరమైతే కొత్త ప్రతిపాదనలు పంపాలని సూచించారు. సమావేశంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## టాస్క్ సెంటర్‌ను నిరుద్యోగ యువత సద్వినియోగం

# చేసుకోవాలి: కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం పెద్దపల్లి రీజినల్ టాస్క్ సెంటర్ ద్వారా అందిస్తున్న శిక్షణా అవకాశాలను నిరుద్యోగ యువత పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో టెలి పెర్ఫార్మెన్స్ కంపెనీలో ఉద్యోగాలు సాధించిన గుర్రాల సింధుజ, పెర్క సాయి సింధు, మినీష ఓడనాలా లు కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెద్దపల్లి రీజినల్ టాస్క్ సెంటర్‌లో వివిధ కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులు మంచి ప్యాకేజీలతో ప్రైవేట్ కంపెనీల్లో ఉపాధి అవకాశాలు పొందుతున్నారని తెలిపారు. డిగ్రీ ఉత్తీర్ణత సాధించిన నిరుద్యోగ యువతీ, యువకులకు ఉచిత శిక్షణతోపాటు ఉద్యోగ అవకాశాలు కూడా కల్పిస్తున్నామని, ఆసక్తి గల వారు సెంటర్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పనాధికారి రాజశేఖర్, రీజినల్ టాస్క్ సెంటర్ ఇంచార్జి కౌసల్య తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం02నవంబర్2025

# ఈ నెల 3 నుంచి ప్రైవేట్ ఉన్నత విద్యాసంస్థల నిరవధిక బంద్



పెండింగ్ ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలి ప్రజా గొంతుక న్యూస్, (నవంబర్ 01)సూర్యాపేట :ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్షిప్ విడుదలలో జాప్యాన్ని నిరసిస్తూ ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలలతో పాటు అన్ని ఉన్నత విద్యా సంస్థల యాజమాన్యాలు ఈ నెల 3వ తేదీ నుంచి నిరవధిక బంద్ చేపట్టనున్నట్లు మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధిలోని ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల మేనేజ్మెంట్ అసోసియేషన్ అధ్యక్షులు తీకుళ్ళ శ్రీనివాసరెడ్డి, ప్రధాన కార్యదర్శి సిహెచ్.సత్యం గౌడ్ తెలిపారు.శనివారం ఆ సంఘం ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్, రిజిస్ట్రార్ కు బంద్ కు సంబంధించిన సమ్మె నోటీసును అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూనివర్సిటీ పరిధిలోని అన్ని ప్రైవేట్ డిగ్రీ, పీజీ,బీఈడీ, పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ కళాశాలతో పాటు అన్ని ఉన్నత విద్యాసంస్థల యాజమాన్యాలు బంద్ పాటించనున్నట్లు తెలిపారు.ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో తాము కాలేజీలు నడిపే పరిస్థితుల్లో లేమని అన్నారు. తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ,పీజీ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరిపిన తర్వాత తమ ప్రధాన డిమాండ్లను నెరవేర్చడానికి ప్రభుత్వానికి ఈ నెల 1వ తేదీ వరకు గడువు ఇచ్చినట్లు తెలిపారు.పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు.దసరా, దీపావళికి ముందు హామీ ఇచ్చిన రూ.1200 కోట్లలో ఇప్పటి వరకు రూ.300 కోట్లు మాత్రమే విడుదలైనట్లు తెలిపారు.2024-25 విద్యా సంవత్సరం వరకు ఉన్న అన్ని బకాయిలు దాదాపు 9వేల కోట్ల రూపాయలను 2026 మార్చి 31 నాటికి చెల్లించడానికి స్పష్టమైన రోడ్‌మ్యాప్ ప్రకటించాలన్నారు.భవిష్యత్తులో ఇటువంటి జాప్యాలను నివారించేందుకు బడ్జెట్ విడుదలలో రీయింబర్స్‌మెంట్ ప్రక్రియను క్రమబద్ధీకరించాలని పేర్కొన్నారు.ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు సకాలంలో రాకపోవడంతో తమ కళాశాలల పనితీరు, విద్యా కార్యకలాపాల కొనసాగింపు భారంగా మారిందని, తమ బంద్ కు అందరూ సహకరించాలని కోరారు.రాష్ట్రంలోని ఉన్నత విద్యా సంస్థల మనుగడకు, విద్యార్థులు, సిబ్బంది ప్రయోజనాలను కాపాడటానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టూరిస్ట్ హబ్ గా నర్సాపూర్ ఏకో అర్బన్ పార్కు



దేవాదాయ ధర్మాదాయ పర్యాటక శాఖ మంత్రి కొండా సురేఖ ప్రజాగొంతుక//నర్సాపూర్//నవంబర్1// మెదక్ జిల్లా నర్సాపూర్ లో ఏకో పార్క్ కాటేజీలు శనివారం దేవాదాయ ధర్మాదాయ పర్యాటక శాఖ మంత్రి కొండా సురేఖ ప్రారంబించారు.తెలంగాణలోనే అత్యంత అధునాతన పద్ధతిలో హాల్లాదకరంగతిర్చి దిద్దరని కొండా సురేఖ అన్నారు.ఇది యాత్రికులకు ,ప్రకృతి ప్రేమికులకు ఎంతో ఆకర్షణీయంగా ఉందన్నారు.పార్కులో అరుదైన మొక్కలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయన్నారు.పార్కులో ఏర్పాటు చేసిన వేదికలు,కాటేజీలు,లగ్జరీ సదుపాయాలు,పిక్నిక్ స్పాట్స్ , వెంట్స్ నిర్వహించుకునే సౌకర్యాలు కల్పించారు.పచ్చని చెట్లతో యాత్రికులను ఆకట్టుకునే విధంగా చూడ ముచ్చటగా మార్కును సుందర్ ఈకట్టించారు.సెలవు దినాలలో కుటుంబ సభ్యులు తో వచ్చి సంతోషంగా గడపడానికి స్విమ్మింగ్ పూల్,ఇండోర్ గేమ్స్ తదితర సదుపాయాలతో పార్కు ను తీర్చి దిద్దారు.అన్నారు.అనంతరం మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ వందేమాతరం గీతంలో సుజలాం సుఫలాం ,మలయ జ శీతలం పదాలలోని ఒక్కటి అమలవుతలేదని అన్నారు.ఏకో పార్క్ చెరువు డంపింగ్ యార్డ్ కావద్దన్నారు.ప్రకృతిని ప్రేమించాలని ,కాలుష్యం తగ్గించాలని నిర్వాహకులకు ఆయన సూచించారు. ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నర్సాపూర్ నియోజక వర్గానికి అడవి ఒక సంపద లాంటిదని,ఏకో పార్క్ వల్ల నర్సాపూర్ కు మరింత గుర్తింపు వస్తుందన్నారు.సెలవు దినాలలో కుటుంబ సభ్యుల తో గడపడానికి ఈ పార్కు హల్లాదకరంగ ఉంటుందన్నారు.నర్సాపూర్ లో డంపింగ్ యార్డు నిర్మాణాన్ని ఏపీ నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని మంత్రి కొండా సురేఖను కోరారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మి, ప్రిన్సిపల్ సెక్రటరీ మహమ్మద్ నదీమ్,అటవీ పరిరక్షణ అధికారి సువర్ణ,ప్రియాంక,మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,అదనపు కలెక్టర్ నాగేష్,మృగవని గ్రూప్ అప్ రిసార్ట్స్ ఎం డి విష్ణు,చైతన్య రెడ్డి,జిల్లా అటవీ అధికారి జో జీ,ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అరవింద్ తదితరులు ఉన్నారు

# ఆపరేషన్ సింధూర్,ఆర్మీ పై సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై భగ్గుమన్న బిజెపి శ్రేణులు...

జమ్మికుంటలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం.. సీఎం క్షమాపణలు చెప్పాలని డిమాండ్.. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు..ఆపరేషన్ సింధూర్ తో ప్రపంచ దేశాలకు భారత సైనిక సత్తా తెలిసొచ్చింది.కానీ. సీఎం రేవంత్ రెడ్డికి తెలియకపోవడం దౌర్భాగ్యం...బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి.... ప్రజా గొంతుక న్యూస్ జమ్మికుంట ప్రతినిధి రాజు




జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచార సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఆపరేషన్ సిందూర్ , ఇండియన్ ఆర్మీ పై చేసిన వ్యాఖ్యలపై బిజెపి శ్రేణులు భగ్గుమన్నారు . జమ్మికుంటలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహన చేపట్టి ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ ఆందోళన కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పాల్గొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఫైర్ అయ్యారు. ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ అడుగుజాడల్లోనే నడుస్తున్నారన్నారు. దేశాన్ని , సైనికుల త్యాగాలను , పోరాటాలను కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ కించపరిచిన పంథాలోనే సీఎం రేవంత్ రెడ్డి వెళుతున్నారని తెలిపారు. ఆపరేషన్ సింధూర్ తో యావత్ ప్రపంచానికి భారతదేశ శక్తి ఏంటో తెలిసొచ్చిందని , సీఎం రేవంత్ రెడ్డికి మాత్రం ఇంకా తెలియకపోవడం దౌర్భాగ్యం అన్నారు. ఆపరేషన్ సింధూర్ పహల్గామ్ దాడికి ప్రతిస్పందనగా ఈ ఆపరేషన్ ప్రారంభించి , ఇందులో భారతదేశం విజయం సాధించిందన్నారు . త్రివిధి దళాల దాటికి దాయాది దేశంలో ఉగ్ర మూకల ప్రధాన కార్యాలయాలు, స్థావరాలన్నీ నేలమట్టమయ్యాయని తెలిపారు. ప్రపంచ దేశాలు భారతదేశ త్రివిధ దళాల శక్తిని చూసి నివ్వర పోయాయన్నారు. ఆపరేషన్ "సింధూర్" అనే పేరులో దాడిలో తమ భర్తలను కోల్పోయిన మహిళల త్యాగానికి నివాళి ఉందని, అలాంటి ఆపరేషన్ గురించి , ఇండియన్ ఆర్మీ గురించి రేవంత్ రెడ్డి కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు కసబ్ లాంటి తీవ్రవాదులు మారణ హోమం సృష్టించిన, పార్లమెంటుపై దాడులు చేసిన ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉంటే, నేడు కేంద్రంలోని మోదీ ప్రభుత్వం "ఈట్ కా జవాబ్ పత్తర్ సే దేంగే " అనే రీతిలో సమాధానం చెప్పే పరిస్థితిలో ఉందన్నారు. గతంలో జరిపిన సర్జికల్ స్ట్రైక్, నేటి ఆపరేషన్ సింధూర్ లతో దాయదీ దేశానికి తగిన గుణపాఠం చెప్పి , మోడీ సర్కార్ ప్రపంచ దేశాలకు దీటైన సందేశాన్ని పంపిందన్నారు. ముఖ్యంగా ఇండియన్ ఆర్మీ శక్తి గురించి కాంగ్రెస్ నేతలకు తెలియకపోవడం వల్ల అజ్ఞానానికి, మూర?పుతనానికి నిదర్శనం అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆపరేషన్ సిందూర్ పై , ఇండియన్ ఆర్మీ పై చేసిన వ్యాఖ్యలకు బే షరతుగా క్షమాపణ చెప్పాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, జిల్లా బిజెపి ప్రధానకార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, జమ్మికుంట మండల అధ్యక్షులు సంపత్ రావు, ఇల్లంతకుంట మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణా రెడ్డి, హుజురాబాద్ పట్టణ అధ్యక్షులు తుర్పాటి రాజు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు



# జిల్లా పరిషత్ పాఠశాల మైదాన అభివృద్ధి కోసం ఉమ్మడి కొరపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకుల దృష్టి

ప్రజా గొంతుక న్యూస్ జమ్మికుంట ప్రతినిధి రాజు జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామంలో జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులు క్రీడల పట్ల చాటుతున్న ప్రతిభను మండల స్థాయి జిల్లా స్థాయి పోటీలలో పాల్గొని రాష్ట్రస్థాయిలో ఎంపికై చూపెడుతున్న ప్రతిభను గ్రామస్తులు గుర్తించిపాఠశాల ప్రాంగణ మరమ్మత్తుల కోసం మైదాన పునర్నిర్మాణ కోసం విద్యార్థుల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రణవ్ బాబు దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించి తక్షణమే మంజూరు తక్షణమే నిధులుమంజూరు చేయించే విధంగా విద్యార్థుల ప్రతిభను గుర్తించే విధంగా సహకరిస్తానని సహకరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది



# నూతన మండల కమిటీ ఎన్నిక మణుగూరుమండలంలోబీసీసంక్షేమ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో ప్రజా గొంతుక న్యూస్ ,నవంబర్/1 సంఘం ఆఫీసులో పెద్దలు జీవి ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యదర్శి రెండు జిల్లాల ఇన్చార్జి బుర్ర సోమేశ్వర్ గౌడ్ చేతులమీదుగా కొండేటి సురేష్ తండ్రి సీతయ్య విజయనగరం గ్రామానికి చెందిన రజక బీసీ బిడ్డకు ఈరోజు బీసీ సంఘం ఆఫీసులో నియామక పత్రాన్ని ఇచ్చి వారికి మండల ఉపాధ్యక్షుడిగా బి. గా నియమించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య బీసీ సంఘం నాయకులు. మండల ప్రధాన కార్యదర్శి పెనుగొండ సాంబశివరావు సహాయ కార్యదర్శి ముత్యం రమేష్ గౌడ్ కోశాధికారి పొదిలి వీరబాబు మండల నాయకులు గుర్రం శ్రీను మధుగారు మండల ప్రధాన కార్యదర్శి మహిళా నాయకురాలు. బింగి రమాదేవి సమక్షంలో వారిని నియమించడం జరిగినది . ఈరోజు నుండి కొండేటి సురేష్ బీసీ సంఘం బి ఉపాధ్యక్షులుగా అధికారికంగా ఉంటారు. జై బీసీ జై జై బీసీ జాజుల శ్రీనివాస్ అన్న నాయకత్వం వర్ధిల్లాలి. మణుగూరు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.

# భారత వాయుసేనలో చేరేందుకు నవంబర్ 4న అవగాహన సదస్సు కలెక్టర్ కోయ శ్రీహర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం భారత వాయుసేనలో చేరేందుకు ఆసక్తి ఉన్న నిరుద్యోగ యువత కోసం ప్రత్యేక అవగాహన సదస్సు నవంబర్ 4న మంగళవారం రోజున బంధంపల్లి గ్రామంలోని స్వరూప్ గార్డెన్స్‌లో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా వింగ్ కమాండర్ షేక్ యాకూబ్ అలీ, కమాండింగ్ ఆఫీసర్ (భర్తీ అధికారి %-% ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలు) పాల్గొని భారత వాయుసేనలో చేరడం ఎలా, అందులో లభించే అవకాశాలు, పరీక్ష విధానం, సిలబస్, పూర్తి సెలక్షన్ ప్రాసెస్‌పై యువతకు అవగాహన కల్పించనున్నారు.కలెక్టర్ తెలిపారు %-% భారత వాయుసేనలో చేరాలనుకునే అభ్యర్థులకు ఇది ఒక సువర్ణావకాశం. ఈ అవకాశాన్ని ప్రతి అభ్యర్థి సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ సదస్సు కొనసాగుతుంది.16 నుండి 21 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన, ఇంటర్మీడియట్ చదువుతున్న లేదా పూర్తి చేసిన పురుష, మహిళా అభ్యర్థులు పాల్గొనవచ్చని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొనేవారికి వాయుసేనలో అవకాశాలను వివరించే ప్రత్యేక బుక్లెట్‌ను పంపిణీ చేయనున్నారు.మరిన్ని వివరాల కోసం ?? 9949725997, 8333044460 నంబర్లను సంప్రదించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ






## పెద్ద ఎల్లాపూర్ పశువుల గాలికొంటూ వ్యాధి పశు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన జిల్లా

### పశు వైద్యాధికారి డాక్టర్ బి కిరణ్ కుమార్

(ప్రజా గొంతుక )న్యూస్ /గంగారం ఈరోజు ఎల్లపురం గ్రామంలో పశుసంవర్ధక శాఖ అద్వర్యం లో పాడి పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు మరియు పశువైద్య శిబిరం ఏర్పాటు చేయడమైనది ఈ కార్యక్రమంలో జిల్లా పశు వైద్యాధికారి డా. బి. కిరణ్ కుమార్ గారు పాల్గొని చికిత్స కంటే నివారణే మేలు కనుక మండలంలోని పాడి రైతులు వారి పశువుల కు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పకుండా వేసుకునీ వ్యాధి బారినుండి పశువుల ను కాపాడుకోవాలని సూచించారు. మండల పశు వైద్యాధికారి డా. వి. నరేశ్ గేదెలు మరియు ఆవులకు చూడి పరీక్ష లు చేశారు మరియు ఇతర జీవాల ను పరిశీలించి వాటికి మందుల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు మరియు సిబ్బంది అనిల్, సమ్మయ్య, సతీష్, రవి పాల్గొన్నారు



## నవంబర్ 6 నుంచి ఉన్నత పాఠశాలల్లో బోధన పరిశీలన ప్రారంభంజిల్లా కలెక్టర్ కోయశ్రీహర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో విద్యాబోధన నాణ్యతను మెరుగుపరచడం లక్ష్యంగా నవంబర్ 6 నుంచి బోధన పద్ధతుల పరిశీలన ప్రారంభమవుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.శనివారం పెద్దపల్లి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన హై స్కూల్ ఉపాధ్యాయుల ప్యానల్ మెంబర్స్ శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు బోధన విధానాలను సమీక్షించేందుకు 30 మంది ఎంపికైన ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. నవంబర్ 6 నుంచి వీరు ప్రతి పాఠశాలను సందర్శించి, తరగతి గదుల్లో బోధన పద్ధతులు, విద్యార్థుల పాల్గొనిక, బోధనా సామగ్రి వినియోగం వంటి అంశాలను పరిశీలించి నివేదిక సమర్పిస్తారని చెప్పారు.ఆ నివేదికలను ఆధారంగా చేసుకొని ఉన్నత తరగతుల బోధన అంశాలపై ప్రత్యేక సమీక్ష నిర్వహించి, బోధనా ప్రమాణాలను మెరుగుపరచే చర్యలు చేపడతామని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి డి. మాధవి, అకాడమిక్ మానిటరింగ్ అధికారి పి.ఎం. షేక్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు కావాలని

# బాపు ఘాట్ వద్ద ప్రార్థనలు





ప్రజా గొంతుక/జనగామ జిల్లా 2024 సెప్టెంబర్ నెలలో శ్రీ జి. నిరంజన్ ఛైర్మన్‌గా శ్రీ రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్ మరియు బాలలక్ష్మి రంగు సభ్యులుగా 3వ తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్‌ను ప్రభుత్వం నియమించింది. కమిషన్ చట్టం పరిధిలోని అన్ని విషయాలతో పాటుగా స్థానిక సంస్థలలో బీసీల రిజర్వేషన్లు సుప్రీంకోర్టు నిర్దేశించిన ట్రిపుల్ టెస్ట్ ప్రకారం నిర్ధారించడానికి డెడికేటెడ్ కమిషన్‌గా కూడా బీసీ కమిషన్‌ని నియమించడం జరిగింది. స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లు ఖరారు చేయడానికి వివిధ మార్గాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసిన బీసీ కమిషన్ ఓటర్ల లిస్ట్ ద్వారా కాకుండా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే (కుల సర్వే) ద్వారా ఈ పనిని చేయాలని నిర్ణయించింది. బీసీ కమిషన్ సిఫారసుల మేరకు రాష్ట్రంలో కుల సర్వే నిర్వహించాలని తేది : 04%-02-%2024 రోజున రాష్ట్ర మంత్రివర్గం తీర్మానించింది. తదనంతరం రాష్ట్ర శాసనసభ కూడా ఇందుకు అనుగుణంగా ఒక తీర్మానాన్ని ఆమోదించింది. అయితే రాష్ట్రంలో కుల సర్వే నిర్వహించడానికి తగినంత మానవ వనరులు కమిషన్ దగ్గర లేనందున, కమిషన్ సూచన మేరకు రాష్ట్ర ప్రభుత్వంలోని ప్రణాళిక విభాగం ద్వారా కుల సర్వే నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దాదాపు 50 రోజుల పాటు కొనసాగిన ఈ సర్వేలో రాష్ట్రంలోని ఇంటింటికి వెళ్ళి ప్రతి కుటుంబ వివరాలను సేకరించడం జరిగింది. డెడికేటెడ్ కమిషన్ విధుల్లో భాగంగా రాష్ట్ర బీసీ కమిషన్ పాత ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో బహిరంగ విచారణను చేపట్టింది. కమిషన్ ఈ కార్యక్రమంలో ఉన్నప్పుడు రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు శ్రీ బూసాని వెంకటేశ్వర్‌రావు ఐ.ఏ.ఎస్., (రిటైర్డ్) గారి ఆధ్వర్యంలో స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు ఖరారుకు గాను ఒక ప్రత్యేకమైన డెడికేటెడ్ కమిషన్‌ను నియమించడం జరిగింది. రాష్ట్రంలోని వెనుకబడిన తరగతుల స్థితిగతులను అధ్యయనం చేయడానికి బీసీ కమిషన్ తమ తదుపరి పర్యటనలను కొనసాగించింది. కమిషన్ బహిరంగ విచారణలో భాగంగా కుల సర్వే యొక్క ప్రాముఖ్యతను, అందరూ నమోదు చేసుకోవాల్సిన ఆవశ్యకతను ప్రజలకు మరియు కుల సంఘాలకు వివరించి అందరూ సర్వేలో పాల్గొనాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. అంతేకాకుండా క్షేత్రస్థాయిలో కుల సర్వే జరుగుతున్న తీరుతెన్నులను పరిశీలించి పర్యవేక్షించడం జరిగింది. శ్రీ బూసాని వెంకటేశ్వర్‌రావు ఐ.ఏ.ఎస్., (రిటైర్డ్) గారి ఆధ్వర్యంలో బీసీలకు విద్యా, ఉద్యోగ మరియు రాజకీయ రంగాలలో రిజర్వేషన్లు పెంచవలసిన ఆవశ్యకతను అధ్యయనం చేయడానికి ఒక ఏకసభ్య కమిషన్‌ను ప్రభుత్వం నియమించింది. ఇట్టి కమిషన్ సిఫారసుల మేరకు రాష్ట్రంలోని వెనుకబడిన తరగతులకు విద్యా, ఉద్యోగ రంగాలలో మరియు స్థానిక సంస్థలలో 42% రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించి, ఇందుకు అనుగుణంగా రాష్ట్ర శాసనసభ మరియు మండలిలో 2 బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం ఆమోదింపజేసింది. రాష్ట్ర శాసన వ్యవస్థ ఆమోదించిన బిల్లులను రాష్ట్రపతి ఆమోదం మరియు రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్డ్‌లో పొందుపరుచుటకు కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరిగింది. ఇదిలా ఉండగా సెప్టెంబర్ నెలాఖరులోపు స్థానిక సంస్థలకు ఎన్నికలు జరపాలని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం రాష్ట్ర ప్రభుత్వానికి నిర్దేశించింది. రాష్ట్ర స్థానిక సంస్థలలో బీసీల రిజర్వేషన్లు పెంచడానికి అనుగుణంగా రాష్ట్ర పంచాయితీరాజ్ చట్టం మరియు మున్సిపల్ చట్టాలకు సవరణలను చేపడుతూ రాష్ట్ర శాసన సభలో ఆమోదింపజేసిన బిల్లులు తర్వాత గవర్నర్ గారి వద్ద ఆమోదం కొరకు పంపబడ్డాయి. అయితే రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం నిర్దేశించిన గడువు దగ్గర పడుతుండడంతో ఏకసభ్య కమిషన్ సిఫారసుల మేరకు బీసీలకు స్థానిక సంస్థలలో రిజర్వేషన్లను 42%గా నిర్ధారిస్తూ జి.వో.నెం.9 ను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది.రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం గ్రామీణ స్థానిక సంస్థలలో ఎన్నికల కొరకు షెడ్యూల్‌ను విడుదల చేయడం జరిగింది. అన్ని స్థానిక సంస్థలలో బీసీలకు 42% సీట్లను రిజర్వు చేస్తూ స్థానాలను ఎంపిక చేయడం జరిగింది. ఇదిలా ఉండగా ప్రభుత్వం ఇచ్చిన జి.వో.నెం.9పై స్టే విధిస్తూ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటికే బీసీల స్థానాలు ఖరారు అయ్యినందున ఆశావాహుల ఆశలపై నీళ్ళు చల్లినట్లయింది. మరోవైపు సుప్రీంకోర్టు కూడా హైకోర్టు ఈ విషయాలపై విచారించి నిర్ణయం తీసుకోవాలని చెప్పడం జరిగింది. ఇలాంటి పరిస్థితుల మధ్య బీసీలకు 42% రిజర్వేషన్లు సాకారం కావాలని కోరుతూ తేది : 01-11-2025 రోజున ఉదయం 10 గం?ల నుండి 12 గం?ల వరకు బాపు ఘాట్‌లోని గాంధీజీ సమాధి వద్ద ప్రార్థనలు చేయాలని బీసీ కమిషన్ సంకల్పించింది. బీసీలకు వారి హక్కు ప్రకారం విద్యా, ఉద్యోగ మరియు స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుకుంటున్నాం. 01-11-2025 రోజున ఉదయం 10 గం?ల నుండి 12 గం?ల వరకు బాపు ఘాట్‌లోని గాంధీజీ సమాధి వద్ద బీసీ కమిషన్ ఆధ్వర్యంలో ప్రార్థనలు జరిగాయి. మొదట ఉదయం 9:45 నిముషాలకు బీసీ కమిషన్ ఛైర్మన్ జి.నిరంజన్ మరియు సభ్యులు శ్రీ రాపోలు జయప్రకాష్ , శ్రీ తిరుమలగిరి సురేందర్, శ్రీమతి బాలలక్ష్మి రంగు , మాజి ఎంపి వి.హనుమంతరావు, బాపు ఘాట్ ప్రాంగణంలోని గాంధీజీ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. తదనంతరం గాంధీజీ సమాధి వద్దకు చేరుకొని ముందుగా నిర్ణయించిన ప్రకారం 10 గం?లకు సమాధికి పుష్పాంజలి ఘటించి రాష్ట్ర శాసన సభ ఆమోదించిన 4 బిల్లులను గాంధీజీ సమాధి వద్ద ఉంచి, వందేమాతర గీతాలాపనతో ప్రార్థనా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల శాఖా మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్, ఎంఎల్‌సి శ్రీ బి.మహేష్ కుమార్ గౌడ్, మాజి ఎంపి శ్రీ వి. హనుమంతరావు, బీసీ ఫైనాన్స్ కార్పోరేషన్ ఛైర్మన్ శ్రీ నూతి శ్రీకాంత్ గౌడ్, శ్రీ జాజుల శ్రీనివాస్, పలువురు కుల సంఘాల ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.